The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

తూప్రుబజారు, హైద్రాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥చందారూ ౬-౦-౦
అర్థ „ „ ౩-౦-౦
విడి ప్రతిక ౦-౧-౦


GOLKONDA PATRIKA

HYDERABAD, Dn THURSDAY 14-6-1934

103463

ప్రాతపత్రికకు వెల ప్రత్యేకము

సంపుటము ౭ } శా.శ.౧౮౫౬ శ్రీ భావనామసం॥ జ్యేష్ఠ శు॥ ౨ గురువారము ౭-౬-౧౩౪౩ ఫ. { సంచిక ౧౧



కోళ్లను పెంచుట

మేడవరపు రామకృష్ణారావుగారు

హిందూస్థానమునందలి ౩౩ కోట్లజనులలో 100 కి 90 మంది పూర్తిగ వ్యవసాయముపై నాధారపడియున్న సంగతి మనయందరకును తెలియని విషయముకాదు. అన్ని విషయములు సమకూలముగనున్నయెడల వ్యవసాయము లాభకారిగనుండును. కాని వర్షములులేకపోయిన, సరియయిన యూతపు విత్తనములు వేయకపోయిన మరియు పైరులను పురుగులు మున్నగు చీడలు వచ్చినయెడల రైతులకనేక నష్టములు సంభవించును. మనదేశములో నిట్టియాపదలు రైతులపై ప్రతిసంవత్సరము ఒకచోట కాకున్న మరొకచోటనయిన సాధారణముగ వచ్చుచున్నవి. వ్యవసాయదారులిట్టి యాపదలనుంచి తొలగి క్షేమముగనుండగోరిన, వారు వ్యవసాయమునకు సంబంధించిన కొన్ని తోడువృత్తుల నవలంబించవలెను. అట్టివి వారి యాదాయమునకు సహాయ్యముగ నుండగలవు. ముఖ్యములగు తోడువృత్తులలో కోళ్లపెంచుట యొకటయియున్నది. ఇది రయితున కసాధ్యమయిన పనికాదు. ఎంతవరకు నేకులగు రైతులు నాటుకోళ్లను పెంచుచునేయున్నారు. నాటుకోళ్లు చిన్నవిగనుండుటచే వాటిగ్రుడ్లుకూడ చిన్నవిగానే యుండును. అట్టి గ్రుడ్లు ౨, ౩ తులములకంటె ఎక్కువతూనిక వేయవు. కాబట్టి వాటికి మంచిధర గ్రుడ్డునకు ౨ పయిసలే. నాటుకోడి సంవత్సరమునకు ౬౦ గ్రుడ్లకంటె యెక్కువవేయజాలదు. కనుక రైతులు నాటుకోళ్లకుబదులు సీమదేశపుకోళ్లు సాదినయెడల లాభకరముగ నుండును.

వ్యవసాయదారు ప్రారంభమున కొన్ని సీమదేశపు కోడిగ్రుడ్లు తెచ్చి పొదుగుటకు నాటుకోడికి వేసినయెడల ౨౧ దినములకు పిల్లలు బయటికిరాగలవు. ఒకరకము కోడిగ్రుడ్లు తెచ్చుట ప్రారంభమున మంచిది. వీటికొనుటకెక్కువఖర్చుకూడకాదు. ౩ రూపాయలకు సీమదేశపు కోడిగ్రుడ్లు ౧౨ వచ్చును. ఇందులో కొన్ని చెడిపోయి పిల్లలు రాకపోయినప్పటికి అధమపక్షమున పదిపిల్లలయినగ వచ్చును.

౨ సీమదేశపుకోళ్లు పుట్టిన ౫, ౬ మాసములతరువాత గ్రుడ్లుపెట్టుటకు ప్రారంభించును. ఒక్కొక్కటి, సంవత్సరమునకు ౧౫౦నుంచి ౨౦౦వరకు గ్రుడ్లుపెట్టుచుండును. ప్రపంచములో నన్నిజాతుల కోళ్లకంటె లెగ్‌హార్న్ కోళ్లు గ్రుడ్లధికముగ పెట్టుటకు ప్రసిద్ధికెక్కినవి. లెగ్‌హార్న్ కోళ్లలో వివిధ విధములు కలవు. యిందులో తెల్లలెగుహార్న్ కోళ్లు గ్రుడ్లకుప్రసిద్ధికెక్కినవి. వీటితర్వాత నల్లమినార్కా కోళ్లు గ్రుడ్లకు ప్రసిద్ధికెక్కినవి. మినార్కా కోడిగ్రుడ్లు తక్కినజాతి కోడిగ్రుడ్లకంటె పెద్దదిగనుండును. వాటి గ్రుడ్లు సమానముగనుండి ౨ తులములవరకు తూనికనిచ్చును.

ఈకోళ్లను పొలములయందువిడచి మేపినయెడల వాటికగు మేతఖర్చు అంత యెక్కువగాకాదు. దినమంతయు నటునిటుతిరుగాడి మేసినయెడల ప్రతిదినము కోడికి ౩ పాయిల విలువగల ధాన్యము తెచ్చియ్యవలసియుండును. ౧౦౦కోళ్లు సాదినయెడలనించుమించు ౩౦౦ రూపాయిల విలువగల ధాన్యము ప్రతిదినము నివ్వవలసియుండును. ఈప్రకారము ౧౦౦ కోళ్లకు నెలకు ౪౫ రూపాయిలు పట్టును. ఇతర ఖర్చులకు [ఔషధములు మొదలగునవి] ౧౦ రూపాయిలైనయెడల మొత్తం ౫౫ రూపాయిలు కాగలవు. మొత్తంఖర్చు ఒక సంవత్సరమునకు ౬౬౦ రూపాయిలు, మాయకోళ్లపయి, కాగలదు. వీటినుంచి ఆదాయము ఈక్రింది వివరములవలన తెలియగలదు. ఈజాతికోళ్లు ఒక సంవత్సరమునకు ౧౫౦ నుంచి ౨౦౦వరకు గ్రుడ్లుపెట్టగలవని యిదివరకు చెప్పియుంటిని. ఇందులో కనిష్ఠము ప్రతికోడి ౧౫౦ గ్రుడ్లుపెట్టినయెడల ఒక సంవత్సరమునకు ౧౦౦ కోళ్లవలన ౧౫౦౦౦ గ్రుడ్లు లభించగలవు. ఈగ్రుడ్లు పెద్దవి కాబట్టి ఒకగ్రుడు ఒకఅణా కమ్మబడును. మొత్తం ౧౫౦౦౦ గుడ్లకు పయిధర చొప్పున ౯౩౭-౮-౦ రూపాయిలు రాగలవు. ఇట్టి ఆదాయమునుంచి పైఖర్చు రూపాయిలు తీసివేసినయెడల ౨౭౭-౮-౦ రూపాయిలు లాభమునకు మిగులవచ్చును. ఇట్టిలాభము ప్రత్యేకము గ్రుడ్లు అమ్ముటవలననే వచ్చును. కోళ్లు, పిల్లలుమరియు పిల్లలు ఎయుటన్నిగుడ్లు అమ్మినయెడల పయిసంఖ్యకంటె యెక్కువ లాభముగాగలదు.

౩ పట్టణవాసులు మాని తగినంత లేకపోవుటవలన కోళ్లను వొడ్డికట్టించి వాటిలో నుంచెదరు. అప్పుడు చేతిచేత తప్ప మరేమియు దొరకదు. మరియు ప్రతికోడి కర్ధమణుగు నెలకు ౮ అణాల ధాన్యము కొనివేయవలసియుండును. ఇట్టి ఖర్చులు రైతుల కుండవు. వారికి విశాలమైన పెరళ్లు మరియు పొలములు ఇదివఱకుండియే యున్నవి. కాబట్టి కోళ్ల నిమిత్తము కేవలభూములు కొనవలసియుండదు. పొలములలో విడుచుటవలన మేతఖర్చులు తక్కువగుటయేకాక పొలములలోని మిడుతలను పురుగులనుతిని పైరులను కాపాడును.

౪. వ్యవసాయదారుని ముఖ్యముగ వాడుదినమంతయు బావులవద్దనో, పొలములందో, గడుపుచుండును. వారిపిల్లలు స్త్రీలు వృథా కాలము గడుపుటకుబదులు కోళ్లను, కోడిపిల్లలను, శ్రద్ధగ చూచుకొనవచ్చును. కోళ్లను బావులవద్ద పెంచుట లాభకరమయినపని. కారణమేమన కోళ్లు ఎక్కువ పురుగులను, చెదలును, యిష్టముతో తినును. అట్టి ఆహారము యింటికంటె పొలములందును, బావులదగ్గరను, విస్తారముగ దొరుకును. ఇదికాక కళ్లములలో నుండు గింజలు, కోతలయినపిదప పొలములలోనుండు పడిపోయినగింజలు విశేషముగ వాటికి లభించును. మనము వెదజల్లి ఎక్కువ డబ్బు ఖర్చుచేసి ఆహారము నివ్వవలసిన పనియుండదు. ఈకోళ్లకెంత విశాలమగు చోటు తిరుగుటకును, నివసించుటకును దొరుకునో అంతయెక్కువ గ్రుడ్లు పెట్టును.

౫ కోడిపెంట ఎరువుగ పైరులకక్కఱకువచ్చును. దీనిని మట్టితో సమభాగములుగ కలిపివేయవలయును. ముఖ్యముగ తోటలలో పండ్లుఫలములనిచ్చు [illegible] ఉపయోగకరమయినది.

౬ కోడి ఈకలను వివిధములగు రంగులద్ది జపానుదేశీయులు, విసనకర్రలు, టోపీలు మరియు అనేక రకముల బొమ్మలుచేసి యమ్ముదురు. ఇదిగాక యూరపు దేశములు, కోడి ఈకలతో చేసిన మెత్తలు, పరుపులు, విస్తారముగ వాడుదురు. కాబట్టి కోడి యీకలవలనగూడ కొంతవరకు రైతునకు లాభము కలుగును.

౭ మనదేశపు రయితులు నాటుకోళ్లను ఏహానికారమయిన ఇండ్లలో నుంచుదురు. అవి ఎలుకపొక్కలవలె వెలుతురు, గాలి, రాకుండ కట్టబడును. వేసవికాలమందు వెన్నెయెమో కోళ్లు, వేడిచే, వందలు వందలుగ, చచ్చును. గూడు చిన్నదిగ మరియు చీకటిగ నుండుటచే వాటిని పరిశుభ్రము చేయుట కేమాత్రము వీలుండదు. కాబట్టి కోళ్లపెంట మరియు మురికిచే కలుగు ననేకరోగములకు, పాలుకావలసి యుండును. సీమదేశపుకోళ్లు పెద్దవి, గనుక వీటికిముఖ్యముగ పెద్దయిండ్లు కావలెను. ఇట్టియిండ్లు ఇటుకలతోనయిన, లేక మట్టితోనయిన కట్టించి, గాలివెలుతురు, వచ్చుట కినుపతీగెల వలలతో చేయబడిన కిటికీలు పెట్టించవలెను. దరవాజలకు సందులేకుండ అమిరించవలయును. అడుగుభాగము గచ్చు, కంకరతో వేయించుట మంచిది. అట్లు చేసినయెడల ముంగిసలు, చిన్నచిన్న యుద్రలవలె కట్టవలెను. వాటి వైశాల్యము కోళ్లసంఖ్యనుబట్టి మార్చుకొనవలెను. అధమపక్షము ప్రతికోడికి చదరపు అడుగుల భూమి కావలెను.

భాగ్యనగరమందు బాలికల సౌకర్యములు

సకల సహజ సంపదలుగలిగియుండి రత్నగర్భయని పేరెన్నికగని, యనాదినుండి తులలేని నాగరికతాకారంబై విజ్ఞానసంపదయందేమి, చిత్రకళయందేమి, శిల్పకళయందేమి యిదియది యననేల సర్వశాస్త్రములయందును, సర్వకళలయందును సకలప్రపంచంబునకు మార్గదర్శకంబైన మన భారతదేశము నేడు తొంటి యౌన్నత్యమునెల్లను గోల్పోయి పరాధీనయై చిన్న నాడియైనను జేసికొను స్వాతంత్ర్యమును లేకున్నయది. కొన్ని శతాబ్దములక్రిందట నాగరికత యననేమియో తెలియనట్టి దేశములు సహితము ప్రస్తుతకాలమునందు విజ్ఞానకిరణములచే నెల్ల పరిశ్రమలందారితేరి సంపూర్ణౌన్నత్యముతో నలరారుచున్నవి. ఏదేశ పరిస్థితియైనను యాదేశీయుల స్థితిననుసరించి యుండును గాన భారతభావి సౌభాగ్యమునకు భారతీయుల విజ్ఞానమే పరమావధి.

నిజాము రాష్ట్రమునందు కొన్ని సంవత్సరములనుండి రెడ్డి సంఘమువంటి కొందఱు ప్రముఖులు రెడ్డిసంఘౌన్నత్యంబునకై కృషిసల్పుచున్నారు. వారిలో ముఖ్యులు రాజబహదూర్ వెంకట్రామారెడ్డి కొత్వాలుసా॥ గారు. వీరు రెడ్డిబాలుర విద్యాసౌకర్యంబునకై హైదరాబాదు నగరమునందు రెడ్డిబాలిక వసతిగృహంబును బాదాపు పదునేడు సంవత్సరంబుల క్రిందట స్థాపించియున్నారు. అది దినదినాభివృద్ధిం బొందుచు వందలకొలది రెడ్డిబాలురకు విద్యాసౌకర్యంబులం గూర్చుచున్నది.

పురుషులు విద్యావంతులైనంత మాత్రముననే సంఘము సంపూర్ణౌన్నత్యమును బొందజాలదు. గృహములను జక్కగా పాలించుకొను సామర్థ్యము గల్గుటకును, తాను సచ్చరిత్రయై ఆరోగ్యవంతముగానుండి, ఆరోగ్యవంతులును, దార్ఢ్యవంతులునగు సంతానమునుబడసి, వారలను శాస్త్రోక్త ప్రకారంబుగ పెంచుటకును స్త్రీలకు విద్యమిక్కిలి యావశ్యకము.

మన నిజాంరాష్ట్రములోని జిల్లాలయందు బాలురకేతగు విద్యా వసతులు లేవప్పుడు బాలికలకు విద్యాసౌకర్యములు లేకుండుట చిత్రము గాదుగదా!

బాలురకువలెనే బాలికలకుగూడ వసతిగృహంబు నేర్పఱచి జిల్లాలయందు బాలికలకు విద్యాసౌకర్యంబులు లేని కొఱంతందీర్చి స్త్రీవిద్యాభివృద్ధిం జేయుటకై రెడ్డిసంఘము వారైదారు వత్సరంబులనుండియు నాలోచించి, శ్రీశ్రీ కొత్వాలుసా॥ గారి సహాయమున (హైదరాబాదునగరమున) సుల్తాన్ బజారులో బాలికల యున్నతపాఠశాలకు ప్రక్కనున్న నొక గృహంబునందు శ్రీముఖసం॥ శ్రావణ శు॥ ౩ దినంబున రెడ్డి బాలికలకు వసతినేర్పఱచిరి.

ప్రస్తుతమునందీ బాలికా వసతిగృహంబునందు రెడ్డికులమునాయుడు కులంబులకుం జెందినవారు పదునలుగురు బాలికలున్నారు. ఈవసతిగృహంబునందు రెడ్డిబాలికలనేగాక తమపంక్తి భుజించుటకు రెడ్డికాక్షేపణలేనట్టి కులములవారు గూడజేర్చుకొన బడుదురు. హాస్టల్ ఫీసు మాసమునకు పదిహేనురూపాయిలు మాత్రమే. భోజనము, ఒకపచ్చడి, ఒకకూర పప్పుచారు, నెయ్యి, పెరుగుతో నివ్వబడును. మధ్యాహ్నము ఫలాహారమునుగూడ నిచ్చెదరు. కూరలు పచ్చడి మొదలగునవన్నియు నేపూటకాపూటనే చేయబడును. మాంసాహారులకు వారమునకు రెండుసార్లు మాంసమిచ్చెదరు. శయనంబునకు ప్రతిబాలికకును నొకమంచమిచ్చెదరు. బాలికలకుతలదువ్వుట స్నానముజేయించుట మొదలగు సకలోపచారంబులను జేయింపబడును. జబ్బుజేసినవారి కౌషధసేవనమును యుపచారములును జాగరూకతతో జరుగును.

బాలికలకు స్వజనుల సమీపమున లేనట్టిలోపమే మాత్రమును గలుగదు. ఏడెనిమిది వత్సరములయీడుగల బాలికలుగూడ యుంపబడుచున్నారు.

బాలికల కనతిదూరంబుననున్న బాలికల యున్నతపాఠశాలయందు ధర్మముగా విద్యగరుపంబడును. ఈపాఠశాలకు పంపుటకు బాలికలను బంపించుటకు వసతిగృహంబువారి యాక్షేపణలేదు. బాలికలుగలవారు ముఖ్యముగా జిల్లాలలోనివారు ఈయవకాశము వ్యర్థపుచక తమతమ బాలికలను విద్యాభ్యాసంబునకై బాలికా వసతిగృహంబున కంపి రెడ్డి సంఘమువారికృషిని సార్థకపఱచి, స్త్రీవిద్యాభివృద్ధికిని, సంఘౌన్నత్యంబునకును దోడ్పడుదురుగాక.

ఇట్లు

కే. లక్ష్మీబాయి

సహకారమే శరణ్యము

(శ్రీ రఘునాథ రావుగారు)

సహకారపద్ధతిని సహకారములేనిది నడువజాలదు. దేశమునందలి ఆర్థిక దుస్థితి బాగుపడుటకు సహకారోద్యమముకన్న మేలైన యుద్యమమింకొకటి గానరాదు. బీదసాదలకు సహకారమే శరణ్యము. ఈ యుద్యమము ప్రథమమున మూలనిధిలేని బీదలకొరకే బయలుదేరదీయబడెను. సహకారపద్ధతుల నాచరణయందుంచియే బీదల ఆర్థికస్థితి చక్కపరుపబడెను.

సహకారమననేమి? కొందరు వ్యక్తులు సరిసమానమగు హక్కులతో తమ ఆర్థికస్థితి అభివృద్ధి పరచుకొనుటకై నొకసంఘముగ నేర్పడుటయే సహకారమనబడును. కొందరు వ్యక్తులనగ ఒక జాతివారైనను ఒకసంఘమువారైనను ఒకేవృత్తి గలవారైనను, ఒకగ్రామమువారైనను నుండవచ్చును. సహకారసంఘ సభ్యులందరును సమానులే. హెచ్చుతగ్గులులేవు. సహకారముయొక్క ముఖ్యసూత్రము ప్రేమ, త్యాగము నైయున్నది ప్రేమలేనిది పరస్పరమైత్రి పొసగదు త్యాగముకూడ చాలముఖ్యమైనది. ప్రతివ్యక్తి సంఘముకొరకును సంఘము ప్రతివ్యక్తికొరకును ప్రయత్నించుటయే సహకారముయొక్క ముఖ్యాదర్శము.

పందొమ్మిదవ శతాబ్దమున ఇంగ్లండుదేశమునందు రాబర్టు ఓవెన్ అను నతడు కార్మికుల ఆర్థికదుస్థితి బాగుపరచుటకై సహకారసంఘముల నెలకొల్పెను. ఐర్లాండు, డెన్మార్కు, స్విట్జర్లాండు జర్మనీ దేశములలో [illegible] వ్యవసాయకుల అభివృద్ధికై సంఘములు స్థాపింపబడినవి ... క్రమేణ ఇతర దేశములందు ... భారతదేశమున నీశతాబ్దారంభమున [illegible] ఆంగ్లేయ ప్రభుత్వము వారిచే [illegible] సంఘములు [illegible] మున్నవి. ఇట్టి రాష్ట్రమున సుమారిరువది సంవత్సరముల క్రిందట ప్రారంభమైనది.

సహకారముయొక్క ముఖ్యసూత్రములు మితవ్యయము, ఐకమత్యము, అయియున్నది. సంఘసభ్యుడు కనీసమొక వాటాఅయినను తీసికొనవలయును. వాటామొత్తమునకై అతడు తనఆదాయమునుండికొంతమిగిలించుటకై ప్రయత్నించును ఇదిగాక సభ్యులు సంఘమునందు కొంతధనము నిలువచేయుటకై ప్రోత్సహింపబడుచుందురు చౌకవడ్డీపై అప్పుయిచ్చి సకాలమునకు రాబట్టుకొనబడును. అవసర కార్యములకే అప్పుయివ్వబడును. సంఘమునుండి గైకొనిన అప్పు దుర్వ్యయము చేయకుండ చూడబడును. దీనివలన సభ్యులకు మితవ్యయము అలవడుచున్నది సంఘ వ్యవహారములు సభ్యులచేనిర్వహింపబడును సంఘముయొక్క బాధ్యత సమిష్టిగానుండును. సంఘము విచ్ఛిన్నమైనను సంఘము అప్పులన్నియు చెల్లించునంతవరకు ప్రతిసభ్యునిపై యీ బాధ్యత నిలిచియున్నది. సభ్యులలో నైక్యములేనిది సంఘమునడువజాలదు

సహకార సంఘమువలన కలుగుసౌకర్యములనేకములు. సభ్యులకు వ్యక్తి జామీనుపైనను స్థిరాస్తిపైనను చౌకవడ్డీకి అప్పుదొరకును అప్పు పత్రములకు రిజిస్ట్రీ మున్నగు వ్యయములుండవు. సంఘవ్యవహారములపై వచ్చులాభము సభ్యులే అనుభవింపవచ్చును. ఒక అప్పులేకాదు. సహకారపద్ధతులపై వస్తువులను [illegible] [illegible] వచ్చును. [illegible] యమ్ముచేయవచ్చును. తగాదాల పరిష్కారము చేసికొనవచ్చును వస్తువిక్రయశాలల నెలకొల్పవచ్చును సభ్యులకు మితవ్యయము. ఆరోగ్యపద్ధతులను నేర్పవచ్చును ఇవియవి యననేల దేశీయులు తమఅభివృద్ధికై చేయు సర్వకార్యములు సహకార పద్ధతులపై నిర్వహించవచ్చును ఆసియా దేశమున ఇపుడు వ్యవసాయము మున్నగువృత్తులుసమిష్టిపద్ధతిపై జేయబడుచున్నవి కానిసహకార సూత్రములకును వానికినికొంతభేదము కలదు

పూర్వమునుండి భారత దేశమున సహకారపద్ధతిపైననే కార్యములు జరుగుచుండెను పూర్వము భారతజాతి చాతుర్వర్ణములో విభాగింపబడినను వారిలో పరస్పర సంబంధము నెలకొల్పబడినది. గ్రామవాసు లందరేకకుటుంబీకులుగా భావింపబడుచుండిరి అట్టిపద్ధతి పాశ్చాత్య నాగరికతవలన చాలమట్టుకు నశించినది. పూర్వపు ఔన్నత్యము మరల కలుగవలయునన్న సహకారోద్యమము ప్రతిపల్లెలో వ్యాపించవలయును అపుడే మనరైతులయొక్కయు, పరిశ్రామికులయొక్కయు, ఆర్థికస్థితి చక్కబడును.

నిజాంరాష్ట్రములో సహకారోద్యమము ప్రారంభింపబడి సుమారు యిరువది సంవత్సరములు కావచ్చినది ఇంతవరకు కార్యభారమంతయు ప్రభుత్వాధికారులే నిర్వహించుచుండుటచే ప్రజలుదీనిని ప్రభుత్వశాఖలో నొకటిగా భావించి కొంతభయమునకు లోనగుచున్నారు. ఇంతవరకు సహకారసంఘమున్న స్థలములయందే సభాసదులకు సహకారోద్యమముయొక్క తత్త్వము బోధపడలేదు. [illegible] సంఘములను నెలకొల్పునపుడు సబ్ యిన్స్పెక్టరులును సహకారతత్త్వము [illegible] ప్రజలకేమియు తెలియజెప్పలేదు. [illegible] సాహుకారులవద్ద అప్పుపుట్టనందున సంఘములు స్థాపించుకొనిరి. బ్యాంకులనుండి అప్పులు తెచ్చి [illegible] వారికి సహకారపద్ధతులు తెలియ జెప్పక ఇటీవల [illegible] కాలమువరకు అప్పులను తిరిగి వసూలుచేయనందున చాలమట్టుకు బాకీపడిపోయెను ఒకేసారి పెద్దమొత్తములు అడుగగాసభ్యులు యివ్వజాలనందున భూములు మున్నగు ఆస్తులు వేలముకాదొడగెను. అందువలన యిప్పటికిని సహకారసంఘమనిన దేశీయులు భయపడుదురు సాహుకారియే సరియయిన పద్ధతులపై సుఖదుఃఖములకు ఋణమొసగునని భావించుచున్నారు. ఎలయనగా సహకారసంఘమునుండి అప్పుదొరకవలయునన్న కాలవ్యాపనము జరుగుచున్నది. అధికారుల ప్రసన్నుల జేసికొనవలసి వచ్చుచున్నది ఈవిషయములను పూర్వపు సహకారశాఖా కార్యదర్శులగు కాలిన్సుగారు ఒకసారి ఒప్పుకొనియుండిరి.

ఇపుడు పరిస్థితులు కొంతవరకు మారినవి. సహకారోద్యమము దుత్తేజపరచువారే ఇన్స్పెక్టరులుగను, ఆడిటరులుగను, సబ్ఇన్స్పెక్టరులుగను, నియమింపబడుచున్నారు అచటచట ప్రచారకులు గూడ నియమింపబడుచున్నారు అయినను తగినంత ప్రచారము జరుగుచుండుటలేదనియే చెప్పవచ్చును ఆర్థిక మాంద్యము సంభవించి మూడుసంవత్సరములు కావచ్చినది. ఈదుస్థితిలోనే సహకార సంఘములసంఖ్య అభివృద్ధి గావలసియుండెను. ఏలయన సహకారోద్యమ చరిత్ర తిలకించినచో ఇతర దేశములయందు కష్టసమయ మెదుర్కొనినపుడే ఆర్థికదుస్థితి చక్కబరచుకొనుటకు సంఘములు స్థాపింపబడినవి. మనరాష్ట్రమున సహకార శాఖాధికారులును, విద్యాధికులును, తగినశ్రద్ధ వహించినచో అతికాలములోనే ప్రతిగ్రామమునం దొకసంఘము స్థాపింపబడగలదు కొందరు దేశాభిమానులు రాష్ట్రాభివృద్ధికై ఆర్థికవిధానమొకటి తయారు చేయవలయునని సూచించియున్నారు ప్రస్తుత స్థితిగతులు పరికించినచో ప్రతిగ్రామమునందొక సహకారసంఘము నెలకొల్పుటకన్న వేరొకమార్గము కన్పట్టదు. ఏలయన వ్యవసాయకులకును, పరిశ్రామికులకును, ఆయావృత్తులను నిర్వహించుటకు మూలధనముచిక్కును. మంచివిత్తనములు, ప్రారంభ వ్యయములకై ధనమును, సమకూడినచో ప్రతివ్యక్తి ఆయాపరిశ్రమలను అభివృద్ధి పరచగలడు ఈవిషయమున సహకార శాఖాధ్యక్షులును, ఇతర సహాయకులు సత్వరముగా ఆలోచించగలరని కోరుచున్నాను.

సహకారోద్యమ సూత్రములను ప్రజలకు బాగుగా బోధించుటకు ప్రతి కేంద్రబ్యాంకు ఒక ప్రచారకుని నియమించ వలయును. అతడు ఆయాప్రాంతపు దేశభాషలయందు దుపన్యసించి ప్రజలకు సహకారమువలన కలుగు లాభములను బోధించ వలయును సంఘము స్థాపింపబడిన చోట దానినెట్లునిర్వహించవలయునో నేర్పవలయును లేనిచో సంఘములను స్థాపించినంత మాత్రమున ప్రజలకెట్టిమేలు కలుగజాలదు. ఇపుడమలులో నున్నపద్ధతి ప్రకారము కార్యముజరుగుచుండిన ఒక అర్ధశతాబ్దము వరకైనను దేశమభివృద్ధి జెందజాలదు.

ఇక మనరాష్ట్రమున సంఘము లెన్నిగలవో సభ్యులెందరుగలరో ౧౩౪౦-౪౧ ఫసలీ సహకారశాఖా నివేదికనుబట్టి దిగువ నుదహరించుచున్నాను.—

సంఘము పేరు	సంఖ్య	సభ్యులు	మూలనిధి
డొమినియన్ బ్యాంకు	౧	౪౪౯	రు. ౪౫౯౪౧౨౩
కేంద్ర బ్యాంకులు	౩౩	౪౦౧౪	రు ౬౨౨౦౨౬౭
వ్యవసాయకుల సంఘములు	౨౦౧౪	౪౨౧౭౦	రు ౭౬౯౩౪౬౭
వ్యవసాయేతర సంఘములు	౩౬౩	౧౬౨౪౦	రు ౨౩౧౯౬౯౪
సహకార కేంద్రసంఘము	౧	౧౩౦౫	.+
మొత్తము	౨౪౧౨	౬౪౫౦౪	రు. ౨౨౨౩౧౫౫౩
నిజాంరాష్ట్రమునందలి బ్రిటిషు యిలాకా సంఘములు	౧౯	౪౬౧౭	రు ౬౯౯౫౩౬
మొత్తము	౨౪౩౧	౬౯౧౨౫	రు ౨౨౯౯౯౩ [illegible]

వ్యవసాయకుల సంఘములు మెదకు జిల్లాయందు హెచ్చుగాను వీనిసంఖ్య యీజిల్లాలో ౨౨౭. సభ్యులసంఖ్య ౬౦౧౦ రెండవస్థానము నల్లగొండజిల్లాకుగలదు. ఈజిల్లా సభ్యుల సంఖ్య ౫౦౦౭ వరంగల్లు జిల్లాలో సభ్యులు నాలుగువేలకన్న హెచ్చుగలరు. ఆంధ్ర జిల్లాలోని సంఘముల సంఖ్య దిగువ నిచ్చుచున్నాను:—

జిల్లాపేరు	సంఘముల సంఖ్య	సభ్యుల సంఖ్య
వరంగల్లు	౨౧౭	౪౬౦౯
కరీంనగరు	౭౭	౧౨౬౧
ఆసిఫాబాదు	౬౨	౯౯౦
మెదకు	౨౨౭	౬౦౧౦
నల్లగొండ	౨౧౫	౫౦౦౭
మహబూబునగరు	౭౫	౧౫౯౬
అత్రాఫ్ బల్దా	౨౨	౫౯౧
నిజామాబాదు	౭౨	౧౬౯౭
మొత్తము	౧౦౬౪	[illegible]

ఈ అంకెలను జూడగా నిజాంరాష్ట్రమందలి మొత్తము వ్యవసాయకుల సంఘములలో సగముకన్న హెచ్చు తెలంగాణమునందు గలవు. ఇది సంతోషావహమే

వ్యవసాయేతర సంఘములలో తెలంగాణమునందలి పరపతి సంఘముల వివరము:—

	సంఘములు	సభ్యులు
వరంగల్లు	౧౦	౨౯౦
మెదకు	౧౨	౪౩౬
అత్రాఫ్‌బల్దా	౧	౧౯
నల్లగొండ	౬	౨౦౯
కరీంనగరు	౧౦	౨౩౭
మహబూబునగరు	౬	౩౪౪
నిజామాబాదు	౭	౨౪౪
ఆసిఫాబాదు	౬	౧౨౦
మొత్తము	౫౪	౧౯౦౦

	అర్బన్ బ్యాంకులు	
నల్లగొండ	౪	౫౦౨
నిజామాబాదు	౧	౩౫
కరీంనగరు	౨	౩౯
వరంగల్లు	౧	౨౪
మహబూబునగరు	౧	౨౬
మొత్తము	=	౬౨౬

పైన సూచించినట్లుల మనరాష్ట్రము అభివృద్ధి జెందవలయుననిన ప్రతిగ్రామమున సహకారసంఘము నెలకొల్పవలయును. ప్రతిపురమున సహకార విక్రయశాలల నుండవలయును. పరిశ్రమాగారములు సహకారపద్ధతులపై స్థాపింపబడవలయును. ప్రభుత్వము వారును, ప్రజలును శ్రద్ధవహించినచో అట్టి ఉన్నతస్థితి కలుగగలదు

జిల్లా వార్తలు

కాకేపల్లి అగ్నిబాధితులకు సహాయము

(స్వకీయ విలేఖరి)

సింగరేణీకాలియరీసు ౭–౬–౩౪ —

కాకేపల్లి అగ్నిప్రమాదములో బాధపడినవారికొరకై సహాయమొనర్చిన వారిపేరులలో రాజశ్రీ చంద్రారాఘవులు [పట్టెలసుకొనము]గారొసంగిన ౨ బస్తాల జొన్నలున్ను ౧౦ కోర్లు చొప్పున్ను పొరపాటున ప్రచురింపలేదని పాఠకులకు తెలుపబడుచున్నది

శ్రీసీతారామాంజనేయ హిందూవర్తక గ్రంథాలయము

పై గ్రంథాలయమునకు క్రిందవివరింపబడిన వివాహ కట్నములు ఒసంగబడినవి:—

౫–౦–౦ రాజశ్రీ సముద్రాల బ్రహ్మయ్యగారు తమకొమార్తె వివాహసందర్భమున నొసంగిన కట్నములు

౫–౦–౦ రాజశ్రీ పబ్బతిఅప్పయ్య సా॥ కొండపల్లిగారు తమ జ్యేష్ఠపుత్రుని వివాహ సందర్భమున గ్రంథాలయమునకొసంగిన కట్నము

బ్రహ్మశ్రీ పరిటాల వెంకటేశ్వరరావు పాల్వంచసంస్థానం దారోగాగారు తమ కొమార్తె వివాహసందర్భమున గ్రంథాలయమునకు శాశ్వత రాజపోషకులుగా చేరిరి గ్రంథనిలయమునకు ౧౦౦ గ్రంథములను వెలహాకరించుటకు వాగ్దానము చేయుచు ఇప్పటివరకు ౩౬ గ్రంథముల నొసంగియున్నారు చిన్న కథాగ్రంథములను త్వరలోనే యిచ్చెదరు. ప్రకటించుచున్నాము

సింగరేణీకాలియరీసు ౭–౬–౧౯౩౪

మరియు ము
కా యుండును
గ పెక్కయిండ్లు
లేక మచ్చేలోనయి
గల వలలతో చే
య పడుచున్నది

ఉద్యోగవిషయము

భూమ్యాదాయశాఖ

నల్లగొండ డివిజను అటవీశాఖ మదద్గారుగు మౌల్వీ సయ్యదు యూజాదలీసా॥ పుణ్యక్షేత్రయాత్ర సలుపుటకుగాను ఆరునెలల సెలవు ప్రధానామాత్యులగు సర్ మహారాజాబహాదురు యాజ్ఞానుసార మంగీకరింపబడెను కానియిపుడు తెల్పిరి వీరు ఆ సెలవును మదద్గారు గారు అంగీకరింప బడినసెలవువలన లాభము పొందలేదనియు, సెలవును రద్దుపరుపవలయుననియు, తెలుపుటచే సెలవు రద్దుపరుపబడెను

వరంగలు డివిజన్ అటవీశాఖ మదద్గారులగు మౌల్వీ మీరుసవాజిషు అలీసా॥ పుణ్యక్షేత్రయాత్ర సలుపుటకుగా నయిదునెలల సెలవు నొసగుటకును, వారిస్థానే ప్రొబేషనరుగు కేశవరావుగారు తాత్కాలికముగా పదవిపై నియమింపబడుటకును ప్రధానామాత్యులగు సర్ మహారాజాబహాదురు గారి యాజ్ఞప్రకార మంగీకరింపబడెను.

న్యాయశాఖ

ఉన్నత న్యాయస్థానమువారి కోరికపై ప్రధానామాత్యులగు సర్ మహారాజా బహాదురు యాజ్ఞప్రకారము దిగువనేర్కొనబడిన మున్సిఫుల మార్పులు అంగీకరింపబడెను

౧ మౌల్వీ అబ్దుల్వహాబుసా॥ అష్టీతాలూకానుండి మిర్యాలగూడెం తాలూకాకు

౨ మౌల్వీ షంషొద్దీన్ అలీఖాన్ సా॥ మిర్యాలగూడెంతాలూకానుండి అష్టీతాలూకాకు

భూమ్యాదాయశాఖ

వరంగలు సూబేదారు గారి కోరికపై రైతులకష్టనివారణార్థము ఏటూర్నాగారం తాలూకా, అసఫాబాదు డివిజనునుండి చెన్నూరు డివిజనుకు మార్చుటకు ప్రధానామాత్యులగు సర్ మహారాజా బహాదురుగారు అంగీకరించిరి

బచ్చన్నపేట విశేషములు

(ఒకవిలేఖరి)

చ ౧–౯–౪౩—

శ్రీచెన్నకేశవస్వామి తిరుకల్యాణరథోత్సవము

ఈగ్రామమున సుప్రసిద్ధమైన శ్రీచెన్నకేశవాలయము కలదు ప్రతిసం॥ వైశాఖశు॥ ౫ మొదలు పూర్ణిమ వరకు పక్షముగా ఉత్సవము జరుగుచుండును కాన ఈసం॥న కొన్ని ఆటంకములనుండి నిజవైశాఖశు॥ ౧౨ నుండి బ॥౬ వరకు వరుసగా అధ్యయన తిరుకల్యాణ రథోత్సవములు మరియు ప్రతిరోజూ ఉభయ సాయంకాలములయందు హోమబలిహరణములు గారాంగనలతో సంగీతనృత్య వాద్యములు జయప్రదముగా జరిగినవి ప్రతిసం॥ ౭౯ వందలజనము ఇతరగ్రామములనుండి వచ్చుచుండిరి కాని యీసంవత్సరము ఈగ్రామం లోకలరా కలరాగా నుండుటచే ౨–౩ వందలజన

స్ఫోటకము

బాలికల కన

శా అయినను ధర్మవ

వను బాలికలను బలో మమూచికావ్యాధి ప్రవేశించిన సంగతి గాలేను బాలికలకిరికి తెలియదియే ఇప్పుడు పమకొందు ఈఅవకాశము ప్రబలమై దాదాపు రెండునూరు వందల భ్యాసంబునకై బాలిక్షది ప్రవేశించ ముగ్గురు నలుగురు మరణించినవారి సంఖ్య ౩౦ దాటెను ౪౦–౫౦ సం॥ల ప్రాయమువారు కాని రెండుమాసముల శిశువులవరకు వ్యాధితగులుచున్నది ప్రభుత్వమువారినుండి టీకాలగురించి యెంతమాత్రము శ్రద్ధలేదు కాని గ్రామస్థులు ౩౦–౪౦ మంది ప్రోగై జనగామ దవాఖానాకు టీకాలు వేయించుకొనుటకు వెళ్లియుండిరి. అచటి మెడికల్ ఆఫీసర్ బేచర్‌బహాదురుగారు రానందున దవాఖాన కంపౌండర్ సా॥గారు ప్రతిమనిషికి అ ౫ అచొప్పున ఫీసుగైకొని టీకాలువేసినారు కాని యెవరికి టీకాఫలము లభింపలేదు ఇందులకు ప్రభుత్వమువారు తగుశ్రద్ధగైకొని మీదరైతుల బాధలు తొలగింతురుగాక అని ప్రార్థన.

పండిత రామచంద్రజీగారిపై ఫౌజ్దారి అభియోగము

హల్లీఖేడు ఆర్యసమాజ వార్షికోత్సవములో మతదూషణ నేరము

బీదరులో మున్సిఫ్‌గారియెదుట విచారణ

ఫిర్యాది: సర్కారు ఆలీ [గులాంబాదర పో॥ ముంతజిం పోలీసు, హల్లీఖేడు ద్వారా]

బనాం

నిందితులు: పండిత రామచంద్రజీ ఢిల్లీవాసియు, మరినల్గురు

పోలీసువారు పేషుచేసిన చాలానులోని వివరములు —

హల్లీఖేడులోని ఆర్యసమాజమునకు మంత్రియగు మాణిక్యరావు దరఖాస్తు ఇచ్చినమీదట నిజామాబాదు ఆవ్వలు తాలూకావారు మహాకమానుంచి నిషాన్ ౧౧౯౮ తా॥ ౧౪ మే హూను ౧౩౪౮ ఫ గల మురాసిలాద్వారా మందిరము లోపల కేవలము మతసంబంధమైన బహిరంగసభ జరుపుటకు సెలవుయియ్యబడెను. ఈ మురాసిలాలో రాజకీయ విషయములుగాని, ఆక్షేపణీయము లగు ఇతర విషయములుగాని జరుగగూడదని షరతు విధింపబడియుండెను. ఈవిషయమున దరఖాస్తు గుజారు జిమ్మేదారి వహించియుండెను. ఇదికాక, జాగరూకతగా ఉండుటమంచిదని తలచి, ఊదఫరము ప్రోలీసు ముంతజిము కార్యాలయమునుండి గూడా సభ సమాజము కాకముందే నోటీసుపంపబడెను. ఈ నోటీసులో „ఆక్షేపణీయమగు విషయము ఏదియు జరుగకుండ చూడవలసినది" అని హెచ్చరించిరి. ఇట్లు చేసినప్పటికిని ౧౦ ఆబాన్ ౧౩౪౮ ఫసలినాడు నిందితులు సభలో చేసిన యుపన్యాసములు, వారు దాఖలుచేసిన ప్రోగ్రాముకు విరుద్ధముగానుండుటయేకాక మహమ్మదీయులకును, సనాతనధర్మ పక్షావలంబులగు హిందువులకును, క్రైస్తవులకును మనస్తాపము కలిగించునవిగానుండెను. మరియు నాయుపన్యాసములు సదరు విషయములందు మనస్సు నొప్పించునవిగనియు, మహాఘనతవహించిన నిజాము ప్రభువుగారి వివిధమతస్థులలో ద్వేషము పెంచునవిగనియు, బుద్ధిపూర్వకము గా ఇయ్యబడినవి.

వాల్గవ నిందితులు భవానిసింగుయొక్క పాటలో ముఖ్యముగా ఇంగ్లీషు ప్రభుత్వముపైనను ఇంగ్లీషు శాసనవిధానముపైనను తీవ్రమైన ఆక్షేపణ, విమర్శనము ఉన్నవి. ఇట్టి రాజకీయవిషయము వాగ్వివాదములోనికి తేబడినది. ఇయ్యబడిన ఆజ్ఞాపత్రము ఉల్లంఘింపబడినది. ఉపన్యాసములలోని ముఖ్య భాగములు యీక్రింద చూపబడినవి.

ప్రశ్న: రాంబల్లభ్ మాంసము మనుష్యునికి తగిన ఆహారమా? కాదా? కానిచో జను లేందుకు తినుచున్నారు?

జవాబు: బన్సిలాలు ఉనుటకేమి? ఆ నేకులు ఆశుద్ధముకూడ తినెదరు.

మిస్టర్ రామచంద్రజీ దీనికొక యుదాహరణము చూడుడు తెలివిలేని పసిపిల్లవానిని కాపాడకపోయిన పక్షమున ఆశుద్ధము తినును .. . . .కనుక జ్ఞానముకలవారు మాంసము తినగూడదు.

భవానిసింగు పాడినపాటల నోటు కాగితము దీనితో జతపరుపబడి యున్నది.

ఢిల్లీవాసులగు మిస్టర్ రామచంద్రజీ — ఖురాను, బైబిలు మరి యితరములైన అపౌరుషేయ గ్రంథములకు వేదము తండ్రి. వేదము తప్పతక్కిన గ్రంథములు అచరణయోగ్యములుకావు. అవి పౌరుషేయములు (మనుష్యులవలన చేయబడినవి) ఖురానుషరీఫు రాత్రివేళ దిగినది రాత్రి దిగువదేదో తెలియునుగదా, పకపకనవ్విరి. వేదము నూర్యుడు తక్కినమతములు, మహమ్మదీయమతము, క్రైస్తవమతము, లాంతరు దీపములు. వేదముతో పోల్చి ఇతర మతములను కోతులనియు, జారిపోవునవియుఅని ఉపమానింపబడినవి. సనాతన ధర్మీయులుకూడ అవమానింపబడిరి. ఇట్లే యింకను చాల అవమానపు మాటలు ఇతర మతములనుగురించి చెప్పబడినవి. వీటివలన ఇతర మతములవారికి దూషణము, మనస్తాపము కలిగినది. ఈ సంగతులు సాక్ష్యములవలన రుజువుచేయబడును. ఈ కారణములవలన నిందితులు చేసిన పనులు మహా ఘనవిజాముగారి, తాజీరాతు (శిక్షాస్మృతి) యొక్క ౧౩౯, ౧౩౩, ౧౨౮ దఫాల ప్రకారము నేరము లగుచున్నవి. పై నేరములు పోలీసువారు పట్టుకొనతగిన వైయున్నను అధికారముగల అధికారు ప్రభుత్వముయొక్క అజకూడ అయియున్నవి. అట్టి [illegible] దీనితో జతపరుపబడినది. విచారణచేసి నిందితులకు [illegible] ప్రకారము శిక్షవిధించుటకై ప్రార్థన: [illegible]

నిందితులు:

యీ యభియోగములో నిందితులు ౫ గురు

౧ పండిత రామచంద్రజీ ఢిల్లీవాసి

౨ హల్లీఖేడు ఆర్యసమాజపు మంత్రి మాణిక్యరావు.

౩ బన్సిలాలుజీ హైకోర్టువకీలు

౪ భవానిసింగ్‌జీ (భజనపాటకుడు)

౫ రామబల్లభజీ

భజనలో రాజకీయము

సభలో జరుపబడిన భజనలో రాజకీయముఅని చెప్పబడినదాని యనువాదము యీక్రింద యియ్యబడినది

„హిందూదేశమా మేమునిన్నెందుకు నాశము చేయుము'
ఎట్టి చదువుచదివెదమో అట్టివేషమే వేసెదము'
చిన్నతనములో పసులచదువు చదివితిమి
దానిని ఆచరణలో ఎందుకు పెట్టము?
తెల్లవాండ్లను అగు ఆచారమునేర్చితిమి
మేము మాకల్లనిరంగును పోడరు పెట్టెదము
ఇంటిలో వండినది అరుచిగానుండును
గ్రాండుహోటలుకు పోవుదుము.
జందెమును దారపుపోచయని పారవేసితిమి
మా మెడలో నెక్కుటై వేసుకొనగలము'
మా వేషము విడిచితిమి
కోటు పట్లూను తొడిగి హ్యాటు ధరింతుము'

యీ యభియోగము నుగూర్చిన నోటీసు పండిత రామచంద్రజీగారికి ఇటీవలనే బీదరు మున్సిఫ్‌వారు అందచేసిరి. తరువాత కేసు పేషి ఏర్పరచిరి. ఆనాడు పండితుడు ఆన్యాయస్థానమున హాజరైరి. పోలీసు ముంతజిముగారి వాఙ్మూలము వ్రాసికొనిరి. దూరల పేషికి హాజరుకాగలనని పండితునితో ౫౦౦ రూపాయలకు ముచ్చిలికా తీసికొనిరి. ముందు పేషి అమర్దాదులో పెట్టబడినది.

ఇటీవల పండితునిపక్షమున హైకోర్టులో ఈయభియోగమును వేరొక న్యాయస్థానమునకు మార్చుటకై విజ్ఞప్తి దరఖాస్తు యిచ్చుకొనబడినదని తెలిసినది. ముందేమిజరుగునో చూడవలసి యున్నది.

బ్రిటిషు యిండియాలోని అనేక పత్రికలవలన, మనరాజ్యములోని కొందరివలనను ఈమొకద్దమా హిందూ న్యాయాధిపతిగాని మహమ్మదీయ న్యాయాధిపతిగాని విచారణ చేసినచో పక్షపాతము జరుగును గనుక వీరిద్దరుకాకుండ ప్రత్యేక న్యాయాధిపతికి యభియోగము విచారణకై అప్పచెప్ప వలయునని ప్రార్థింపబడినట్లు పత్రికలవలన తెలియుచున్నది.

స్థానిక వార్తలు

రంజాను ౩ వ తేది సెలవు

మతశాఖవారి ఆలోచన

మతశాఖవారు సైదతుల్మిసా హజ్రతు సాతెమా సాతెహానాడు నిజాము రాష్ట్రమునందు సెలవుదినము గావిర్ణయింపవలయునని కోరిరని తెలియుచున్నది. ఖాతూనెజన్నతు సాతెమా రమజాన్ ౩ వ తేదినాడగును. ఈనాడు సర్కారు, జాగీరుల కార్యాలయములకు సెలవు యొసగబడుచున్నది. ఈ సమస్య త్వరలో మంత్రిమండలివారాలోచించి ఫలితము మహా ఘనత శ్రీనిజాంప్రభువుగారికి నివేదించు కొనెదరని చెప్పబడుచున్నది.

ఉద్యోగవిషయము

బందోబస్తు శాఖ యుద్యోగుల పర్సనల్ మదద్గారులగు మౌల్వీ [illegible] సాహెబుగారు [illegible] సదరు

గారుగానున్న మౌల్వీ మీరు గులాంమహమ్మదుసాహెబు పరిమాణవివాదముకొఱకు నూతనముగా స్థిరపరుపబడిన పదవిపై నియమింపబడిరి.

జెనివా ఓరియంటల్ కాన్ఫరెన్సుకు హైదరాబాదు ప్రతినిధులు

రాబోవు సంవత్సరము జెనివాలో ఓరియంటల్ కాన్ఫరెన్సు జరుగనున్నది ఇందు హైదరాబాదు సంస్థానమునుండియుగూడ యొకప్రతినిధి పాల్గొననున్నారు.

అనుభవజ్ఞుడును, విద్వాంసుడునగు వారెవరిని ప్రతినిధిగా పంపనున్నారని తెలియుచున్నది. కొందరు ప్రస్తుతము సాలారిజంగు విద్యవహించుచున్న హామీదుల్లాసా॥ ప్రతినిధిగా పంపబడెదరని యభిప్రాయపడుచున్నారు. మరికొందరు జర్మనిలో నిజాంప్రభుత్వసంబంధికుడగు శేదాక్తరునైన పంపెడివారో ప్రత్యేకము గలుగునవియు ననుకొనుచున్నారు.

పునాది గోడ క్రిందముగ్గురుపడుట

ఒకనికి కాళ్లువిరుగుట

(స్వకీయవిలేఖరి)

మొన్న అమర్దాదు ౨ వ తేది సోమవారము సాయంకాలము ౪ గంటలకు సెంట్రల్ మార్కెట్టువద్ద ముగ్గురిపై మట్టిగోడపడి అందులో ఒకరికి కాళ్లువిరిగినవి. పునాదితీయగా మధ్యలోమట్టిగోడ ఏర్పడి యిటువైపులో తైనకొలువ ఏ అటువైపు లోతైన కాలువయు ఏర్పడియుండెను. కూలివాండ్రు ఆగోతులలో పనిచేయుచుండగా ఆగోడ సహితి వారిమీదపడగా వారు దానిక్రింద చిక్కిపోయిరి. పైనుండి తట్టలందుకొనువాడును గోడపడెను. అమట్టియందరి ను. త్రవ్వి వారిని తీసి చూచునప్పటికి ఒకనిని కాళ్లు విరిగియుండెను. తక్కిన ఇద్దరు తేలికదెబ్బలతో తప్పించుకొనిరి. పంచనామా జరిగిన తదనంతరము వెంటనే సర్కారుబండి తెప్పించబడెను. అందులో కాళ్లువిరిగినవానిని ఆతనిభార్యను అతని బంధువును ఆస్పత్రికి అఫ్జలుగంజు ఆస్పత్రికి గొనిపోయిరి. కాళ్లు విరిగినవానికి మాత్రము ప్రమాదకరమైనదెబ్బయే ప్రాణాపాయము మాత్రము కలుగలేదు. మట్టికిందపడినవారు జిల్లాలనుండి వచ్చినవారని తెలిసినది.

మతసంబంధ ఉత్సవముల కమీషన్

నివేదిక త్వరలో వెలువడును.

మతసంబంధములైన ఉత్సవములను విచారించు కమిషనునందు నవాబు అఖ్తరు నవాబ్‌జంగు బహద్దరుగారును మరి కొందరు ఇతరసభ్యులును కలసి ఏడు పర్యటన నాందేడు, గుల్బర్గా జిల్లాలలో పర్యటనచేసియున్నారు. వీరి రిపోర్టు త్వరలో ప్రకటనకాగలదు.

మోరము ఆర్యసమాజ వార్షికోత్సవము

ఈయుత్సవము ౭ అమర్దాదునుండి ఆరంభమైనది ౧౦ తారీఖునాడు పూర్తి గాగలదు. పండిత రామచంద్రజీ, బన్సిలాల్‌జీ, శ్యామలాల్జీ మున్నగువారు దీనిలో పాల్గొనెదరు.

రాకపోకలు

నవాబు వలియుద్దౌలా బహాదరు

వీరు ౭ అమర్దాదు తారీఖున ఊటీ(ఉదకమండలము) నుండి తిరిగివచ్చిరి.

బాబె హుకూమతు మోతమదు

గత శుక్రవారమునాడు వీరు బెంగుళూరునుండి తిరిగి వచ్చిరి.

ఉస్మానియా ట్రెయినింగు కాలేజి [illegible]

గీని ప్రిన్సిపాలుగారగు మౌల్వీ సజ్జాదుమిర్జాసా॥గారు బెంగుళూరునుండి దయచేసిరి.

టాస్కరుగారిరాక

మాల్గుజారిశాఖ కార్యదర్శియగువీరు ౬ అమర్దాదునాడు ఉదకమండలమునుండి తిరిగివచ్చిరి.

దేశభాషలో కడతేరలేని తహసీల్దారు

సాహెబుసాదరవాసులను తహసీల్దారులగువారు దేశభాషలో తప్పతక్కినవిషయములలో పరీక్షయందు కడతేరిరి కనుక వారికి సాయముగా (నవాబు లుత్ఫుద్దౌలా)లో కొందరు దా అధికారులకు అధికారము లియ్యవచ్చునని హైకోర్టువారు అంగీకరించిరి.

[౭ వ పేజీచూడుడు]

గోలకొండ పత్రిక
శ్రీ తారణనామ సంవత్సర జ్యేష్ఠ శు॥ ౭
గురువారము

అవసరమైనది

మనప్రభుత్వమువారు మూడులక్షలరూపాయలనువ్యయముచేసి ప్రస్తుతముమనరాష్ట్రమందునాలుగు ప్రధానపట్టణములలో నాలుగు ఫైరుబ్రిగేడు స్టేషనులను(అగ్నిని చల్లార్చు యంత్రస్థానములను) యేర్పరచెదరనివినుచున్నాము. మొదట వరంగల్లు, గుల్బర్గా, ఔరంగాబాదు, మెదకు జిల్లాల ముఖ్యపట్టణములలో నేర్పరచెదరు. తర్వాత క్రిమ్రక్రమముగా—అనగా ద్రవ్యములభించుకొలది అనిప్రభుత్వమువారి అభిప్రాయమని యేమనుకొనెదము—ప్రతిజిల్లాయొక్క ముఖ్యపట్టణములోను ఒక్కొక్క ఫైరు బ్రిగేడు స్టేషను చేర్పరుపదలచి యున్నారు. మరియొకసారి ఈవిధముగా ప్రభుత్వమువారు ప్రజాభిప్రాయము వెల్లడి చేయబడుటకుమున్దే దానిని ఆశించి తదనుసారము చర్యగైకొన్నందుకు సంతోషింపవచ్చును.

ఈమధ్య వరంగల్లులోను, తదితరగ్రామములలోను జరిగిన అగ్నిప్రమాదములును, ఆసందర్భములలో మంటలను నిప్పును చల్లార్చుటకు చేయబడిన ప్రయత్నములును ప్రజల దృష్టిని యిదివరకే అటువంటి అవసరమునైపు ఆకర్షించియుండును. అగ్నిని, మంటలను వాటిని మొట్టమొదట చూడగానే చల్లార్పించుటకు తగినసాధనములు వెంటనే అందుబాటులో నుండినచో యిపుడు కలిగినంతనష్టము సంభవించియుండెడిదికాదని సమక్షమున పరిస్థితులను గమనించిన అందరును అభిప్రాయ పడుచున్నారు. వరంగల్లు వంటి పెద్దపట్టణములో—దినదినాభివృద్ధిగాంచుచున్న గొప్పవ్యాపారస్థలములో—సొత్తుకు నిప్పుఅంటుకొనినపుడు హైదరాబాదు నగరమునుండి ఫైరుబ్రిగేడు తెప్పించినగాని గతిలేకుండుటయా? దయామయులగు ప్రభుత్వమువారు అవసరమును సరిగా కనిపెట్టినారు. రాష్ట్రమందు పల్లెలకు ముఖ్యమైనవాటి కన్నిటికిని రాకపోకల సౌకర్యమునకు సరియైన రోడ్లున్నపుడు ఈ ఫైరుబ్రిగేడులను కొన్ని ముఖ్య స్థానములలో నుంచినచాలును.

ఇలాగా ఈమధ్య అగ్నిబాధవలన యిండ్లను సొత్తును గోల్పోయి దరిద్రావస్థయందున్న వివిధపట్టణ గ్రామవాసులకు సాయముచేయుటకు ద్రవ్యము ఎంతఅవసరమో కనుగొనవలసినదని స్థానికాధికారులను మ. ఘ. వ. ప్రభువుగారు కోరినందుకు ఆయా అధికారులు శ్రద్ధగైకొని ప్రభువుగారికి యథార్థస్థితిని తెలియజేసి ప్రభువుగారి ప్రేమకును, పరోపకారశీలతకును పాత్రులు కాగలరని ఆశించుచున్నాము. స్థానికాధికారులు అదేరీతిని నిజమైనదయజూపుచో వారికష్టములు కొంచెము కాలములో తొలగగలవు. సింగరేణి గ్రామములో జరిగిన అగ్నిప్రమాదములో బాధితులవిషయములో వరంగల్లుషహరు జాగీరుదారుగారును, తాలూకాదారుగారును తగిన ఆదరము చూపుచున్నట్లు వినుచున్నందుకు మాకు తృప్తియగుచున్నది.

జాగీరులలో సహకారసంఘములు

జాగీరులలో సహకారసంఘములను స్థాపించుటకు జాగీరుదారుల సంఘమువారు మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారినుండి అనుమతిని పొందినట్లు సంఘ కార్యదర్శిగారు ప్రకటించుచు జాగీరు గ్రామములలో సహకారసంఘములను స్థాపించు విషయమున తోడ్పడవలసినదని జాగీరుదారుల నందరిని ప్రార్థించినారని ఒకవార్త తెల్పుచున్నది. ఈప్రార్థననుసరించి జాగీరుదారులు తమ తమ గ్రామములలో సహకారోద్యమమును ప్రారంభించుటమంచిది. ఈఆర్థికదుస్థితికాలములో క్రొత్త ఉద్యమ ప్రారంభము కష్టముగ నుండునని ఎవరైనను ఆక్షేపించవచ్చును. కాని సహకారోద్యమ విషయమునదీయాక్షేపణ చెల్లదు. సహకారోద్యమము వికసించియుండు రాజ్యములలో దానిచరిత్రము నుగమనించినచో సహకారసంఘములు కష్టకాలముననే ప్రాదుర్భవించెనని తెలియగలదు.

మనదేశమందు ఈఆక్షేపణ పుట్టుటకు కారణము, మేము పలుమారు చెప్పియున్నటుల, సరియైనవిధమున ఉద్యమము ప్రారంభింపకుండుటయే. మనదేశమందు సహకారసంఘములనగా గ్రామస్థులకు తెలిసినది అప్పిచ్చుసంఘములనియే ఈసంఘములు గ్రామములలోని సాహుకారులకంటె చౌకవడ్డీరేట్లపై అప్పులనిచ్చును కాబట్టి అవిమేలు అని గ్రామస్థులు మొదట సంతోషించిరి కాని అప్పులను రాబట్టుకొనుటలో సహకారసంఘములు ప్రభుత్వమువలె కఠినవిధానముల నవలంబించుటకు అధికారములు సులువుగా దొరకునని గ్రామవాసులకు బోధపడగానే వారు మరల సాహుకారులే మేలనుకొన జొచ్చిరి. అప్పులలో మునిగి తేలుచున్న భారతదేశపు రైతుజనములో సహకారసంఘములు అప్పులిచ్చువిషయమున ఆలోచనచేయక, ఆఅప్పులు లాభకరమైనపనులకు వినియోగ పడుచున్నవా లేదాయనునది గమనింపక అప్పులను చౌకవడ్డీకి యిచ్చినంతమాత్రాన తమధర్మము నెరవేరినదని తలచుచో ఉద్యమమునకు అపజయముగాక జయముగలుగునా?

కాబట్టి క్రొత్తగా ప్రారంభము చేయువారు ఈముఖ్యవిషయమును మనస్సులో నుంచుకొనవలెను. గ్రామవాసుల ఆదాయమును వృద్ధిచేయు పరిశ్రమలకు ఉపయోగించుకొనుటకు మాత్రమే అప్పులనిచ్చుచు, అవిసరిగా అందులకే వినియోగపడుచున్నవా లేదాయని గమనించవలెను అనగా సహకారము ముఖ్యముగా సరకుఉత్పత్తిలో వ్యయమును తగ్గించువిషయమునను, ఫలితమును హెచ్చించువిషయమునను, తర్వాతఫలితమును మంచివెలకు విడుదలయగు విషయమునను వినియోగపడవలెనేగాని అప్పులిచ్చుటయే అంత్యలక్ష్యముగా భావింపరాదు. జాగీరులలో ఉద్యమము ప్రారంభించువారు ఈ రహస్యమును మనస్సులోనుంచుకొందురుగాక.

(ఆయుర్వేదపత్రిక తరువాయి)

దేవిడ్ యద్యుకేషనల్ స్కాలర్షిప్పులు

దెహిలీ హారిజనసేవకసంఘము యిచ్చునవి

ఈస్కాలర్షిప్పులకొరకు దరఖాస్తులను గ్రహించుటకు కడపటితేది ౧౯౩౮ జూను ౨౫ వ తేది దరఖాస్తులను శ్రీయుత "జనరల్ సెక్రెటరీ హరిజనసేవకసంఘము, కిర్గ్వే, ఢిల్లీ" గారికి పంపవలెను దరఖాస్తుఫారములు సుల్తాను బజారులో ప్రేంబాగులో నాఆఫీసులో దొరకును పకటికారుమైన వ్రాయబడిన దరఖాస్తులు అంగీకరింపబడవు నాఆఫీసు ఉదయము ౭ గంటలనుండి ౧౦ గంటలవరకు తెరచియుండును

ఆర్. నారాయణరెడ్డి
జనరల్ కార్యదర్శి

నూనెపరిశ్రమలో తరిఫీదు

మ. ఘ. వ. ప్రభుత్వ వార్తాలయమునుండి ఈప్రకటన వెలువడి —

జీతము లేకుండానే నూనెసంబంధమైన డిప్లొమా కోర్సులో శిక్షణపొందుటకు ౨౫ మందిని, హార్కోర్టు బట్లర్ టెక్నాలాజికల్ యినిస్టిట్యూటులో నూనెసంబంధమైన శాఖలో కొద్దికాలపు కోర్సులలో శిక్షణపొందుటకు యిద్దరిని ఇంపీరియల్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసర్చి, వారు చేర్చుకొనుటకు దరఖాస్తులు ఆహ్వానింపబడుచున్నవి సైన్సులో గాని, వ్యవసాయములో గాని బి యస్ సి డిగ్రీ గల అభ్యర్థులు కౌన్సిలుచే చేర్చుకొనబడిన పిమ్మట చేర్చుకొనబడుటకు అర్హులగుదురు

శిక్షణము ఈసారి జూలై ౧౬ వ తేదినుండి ప్రారంభింపబడును దరఖాస్తులు నూనెశాఖయొక్క ఉన్నతాధికారి పేర "హార్కోర్టు బట్లర్ టెక్నాలాజికల్ యినిస్టిట్యూటు, కాన్పూరు" అనుపత్రకు పంపవలెను దరఖాస్తుఫారమును వారినుండియే పొందవచ్చును దరఖాస్తును ౧౯౩౮ జూను ౨౦ వ తేది దాటకముందే వారికి చేరునట్లు పంపవలెను దరఖాస్తు ఫారముతోకూడ రూ ౧౫ ల డిపాజిటును పంపవలెను కృతార్థులు కానివారికి ఆడిపాజిటు వాపసు చేయబడును కృతార్థులైన విద్యార్థులపక్షమున అది హెచ్చరిక పైకము (కాషన్ మనీగా) నుంచుకొనబడును.

కాలమాన నివేదిక

౮ అమర్దాదు ౧౩౪౭ వ ఫ॥ తో అంతమగు వారము

శీతోష్ణస్థితి

ఈవారములో అక్కడక్కడ కొద్దిగా వర్షము కురిసెను రాష్ట్రమునకంతయు సరాసరి వర్షము ౦.౧౬ అంగుళములని కన్నారు (ఔరంగాబాదులో ౧౮.౨౨ అంగుళములును, గంగావతి (రాయచూరు)లో ౧.౦౦ అంగుళములను కురిసెను ఎండలు ఎక్కువగా నుండెను, గాడ్పులును అధికముగా వీచుచుండెను ఆకాశములో మేఘాచ్ఛాదనము ఎప్పటివలెనే యుండెను

పైర్లు

తాబీకోత ముగిసినది ఖరీఫుపైరుకు భూములను తయారుచేయుచున్నారు అబీపైరుకు తయారుచేయుట మెదకుజిల్లాలో కొలదిచోట్లలోను, నిజామాబాదు జిల్లాలో కొలదిచోట్లను ప్రారంభమైనది

నీరు, మేత

ఆదిలాబాదు, మహబూబునగరు, నల్లగొండ జిల్లాలలో కొలదిచోట్ల త్రాగుటకు నీరు తక్కువైనది వరంగల్లు, ఆదిలాబాదు, మెదకు, మహబూబునగరు, నల్లగొండ, ఔరంగాబాదు, ఉస్మానాబాదు జిల్లాలలో కొలదిచోట్ల పశువులకు మేత తక్కువైనది వరంగల్లు, కరీంనగరము, ఔరంగాబాదు, బీడు, నాందేడు, గుల్బర్గా, ఉస్మానాబాదు, రాయచూరు జిల్లాలలో అక్కడక్కడ పశువులవ్యాధి గలదు.

ధాన్యముల చిల్లరధరలు

గోధుమలు హాలీ	రూ ౧కి	౪ ½ శేర్లు
బియ్యము	,,	౪ ½ ,,
జొన్నలు	,,	[illegible] ,,

కాంగ్రెసుపైని నిషేధము తొలగింపబడుట

ప్రభుత్వ ప్రకటనపై అభిప్రాయము

ఇండియా ప్రభుత్వమువారు వివిధ కాంగ్రెసు సంఘములపై క్రిమినల్ లా అమెండ్మెంటు చట్టము, ౧౯౦౮ అను చట్టమును ప్రయోగించి ప్రకటించిన నిషేధమును తొలగింపుచు జూను ౯వ తేదీనాడు ఒక ,,కమ్యూనికు'' ప్రకటించినారు. కేంద్ర ప్రభుత్వమువారును వివిధరాష్ట్ర ప్రభుత్వములును చేసిన ప్రత్యేక శాసనములు నిలిచియుండుననియు, ఆ శాసనములను ఉల్లంఘించువారిపై తప్పక చర్యగైకొనబడుననియు, ముఖ్యముగా శాసనోల్లంఘనము నడచుటలో ప్రభుత్వమువారికి తోడ్పడిన సర్కారు ఉద్యోగులకు చిక్కులు కల్గించువారి విషయములో ఈ ప్రత్యేకశాసనములిచ్చు అధికారము ఉపయోగింపబడుననియు కమ్యూనికు చెప్పుచున్నది. మొత్తముమీద కాంగ్రెసు అంతముగాని, లేక అందులో ఏదోయొక శాఖగాని చట్టమునకు విరుద్ధమైనట్టి లేక శాసనోల్లంఘనము ఏరూపముతోనైన నేమి ప్రవర్తింపబడునని సూచించునట్టి పనులను చేయుచో ప్రభుత్వమువారు యిపుడు తీసివేయు క్రిమినలులా అమెండుమెంటు చట్టముక్రింద నోటిఫికేషను జారి విధించుటకు వెనుదీయరు ''

ప్రభుత్వమువారు విప్లవకార సంఘములని తలచు కొన్ని సంఘములపై నిషేధములను రాష్ట్రప్రభుత్వములు తొలగింపవు. ఈసూత్రము ననుసరించి పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్రప్రభుత్వములు తొలగింపవు. ఈసూత్రము ననుసరించి పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్ర ప్రభుత్వమువారు ఎర్రచొక్కాల ప్రభుత్వముపై నిషేధమును తొలగించకూడదని తీర్మానించుకొనిరి

శాసనోల్లంఘనముతో సంబంధించిన నేరములకై జైళ్లలో త్రోయబడిన వారిని విడిపించు విషయములో స్థానికపరిస్థితులనుబట్టి రాష్ట్రప్రభుత్వమువారు ఇదివరకు అనుసరించు పద్ధతినే అనుసరింతురని కమ్యూనికు చెప్పుచున్నది

ఈప్రకటన ప్రకారము మదరాసు బెంగాలు, బొంబాయి, సంయుక్తరాష్ట్రముల ప్రభుత్వమువారు తమతమ రాష్ట్రములలో కాంగ్రెసుసంఘములపై నిషేధమును తొలగించుటకు తీర్మానించుకొన్నారు బొంబాయి, మదరాసు సంయుక్తరాష్ట్ర ఢిల్లీ ప్రభుత్వములు తొలగించినవిగూడను మొత్తము ౧౨౦౦ మంది కాంగ్రెసువారు జైళ్లలోనున్నారు కాంగ్రెసువారి సొత్తులు కొన్ని ప్రభుత్వమువారు స్వాధీనము చేసికొనినవియు, కొన్ని తమవశము నుంచుకొన్నవియుగలవు ఇందులో రెండవతెగకు చెందిన విమాత్రమే కాంగ్రెసువారికి వదలబడునని తెలియుచున్నది. బొంబాయిలో కాంగ్రెసు భవనము కాంగ్రెసువశము చేయబడినది ఇట్లే తక్కినవియు ఇతరరాష్ట్రములలోను చేయబడును

పోలీసువారి అనుమానము

కాంగ్రెసునుగూర్చి ప్రభుత్వమువారి అభిప్రాయమేమో స్పష్టముగా దెలియకయే యుండవచ్చును— కొందరు పోలీసులు అలహాబాదులో కాంగ్రెసువారు జిల్లాలలో కాంగ్రెసు సభ్యులను చేర్చుకొనుటకు ఉపయోగించు ఫారములను కాంగ్రెసువారి చేతులలోనుండి లాగుకొనిపోయిరట ఒకప్రక్క ప్రభుత్వమువారు కాంగ్రెసులపై నిషేధము తొలగించిన పిమ్మటగూడ పోలీసువారు ఈ అనుమానమును చూపుట చిత్రము

—

కాంగ్రెసు ఖైదీల విడుదల రాష్ట్ర ప్రభుత్వముల యిష్టమనగా నేమి?

శాసనోల్లంఘనోద్యమములో జైలులో త్రోయబడిన కాంగ్రెసువారి విడుదలవిషయము ఆయారాష్ట్ర పరిస్థితుల ననుసరించి ఆరాష్ట్ర ప్రభుత్వములు చేయుటకై వదలబడినది ఇండియా ప్రభుత్వమువారు ప్రకటించిరిగదా దీనిభావమేమై యుండవచ్చును? ఈవిషయమున ఆసోసియేటెడు ప్రెస్సు విచారించగా స్థానిక ప్రభుత్వములు శాసనోల్లంఘన ఖైదీల పేరుల పట్టికలను చూచుచున్నట్లును, విడుదలకోరలు కాంగ్రెసుఖైదీలు ,,మరల మేము శాసనోల్లంఘనచేయము'' అని మాటయిచ్చినచో విడుదల చేయబడుదురనియు. ఆవిధముగా మాటయీయని శాసనోల్లంఘన ఖైదీలు విడుదల చేయబడక సామాన్య ఖైదీలవలె చూడబడుదురనియు తెలిసినది అయితే కాంగ్రెసువారు ఆవిధముగా మాటయిత్తురని రాంచిలోను [illegible] చేయబడిన తీర్మానముల ప్రకారము శాసనోల్లంఘనమును [illegible] చేయుటకు సంసిద్ధులై [illegible]

[illegible] యితరపక్షములవారికి జయము కల్గించవచ్చునని ప్రభుత్వమువారు తలచియుండవచ్చునని యనుమానము కల్గుచున్నది

అభిప్రాయములు

ప్రభుత్వ ప్రకటనపై ఇండియాలో వివిధనాయకుల అభిప్రాయములును పత్రికల అభిప్రాయములను, లండనుపత్రికల అభిప్రాయములును వెలువడినవి మొత్తము కాంగ్రెసు నాయకులయొక్కయు, పత్రికలయొక్కయు అభిప్రాయము అత్యల్పని తెలుపుచున్నవి ముఖ్యముగా ఈ అభిప్రాయములలోని ముఖ్యమైన ఆక్షేపణ ఏమనగా ప్రభుత్వప్రకటన సంకోచముగను, అనుమానముగ సూచించుచున్నది కాంగ్రెసు సంఘములపై నిషేధమును తీసివేసినవారు శాసనోల్లంఘన ఖైదీలను వదలిపెట్టువిషయములో స్థానిక ప్రభుత్వములు స్థానికపరిస్థితులనుబట్టి అవసరమైనచో, అని లేనిపోని ఒక మెలికను కలిగించుటేల? కాంగ్రెసుకు చేర్చుకొనబడిన ఎఱ్ఱచొక్కాల, సంఘముపై నిషేధము నెల తొలగించరాదు? పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రవిషయములో ఈ భేదభావము చూపుటేల? శాసనోల్లంఘన ఖైదీలవిషయమున ప్రభుత్వమువారి నిర్ణయఫలితము తుదకు సర్దార్ వల్లభాయ్ పటేలుగారు, పండిత జవహర్లాలు నెహ్రూగారు, అబ్దుల్ గఫూరుఖాన్ గారు — ఈనాయకులు జైళ్లనుండి విడుదలగారు అని వివిధకాంగ్రెసు నాయకులు తలచుచున్నారు లీడరుపత్రికకు భీరుత్వమును, అద్వాన్సుపత్రికకు కటుత్వమును, అమృతబజారు పత్రికకు నిరంకుశాధికార సూచనయు, సర్చలైట్ పత్రికకు ఏదో పాపం, అని కనికరించుటయు,'' ఫ్రీప్రెస్సు జర్నలుకు ద్వైముఖవిధానమున్న— ప్రభుత్వ ప్రకటనయందు కనబడుచున్నది ఇంక మితవాదనాయకులు వారికి తగినట్లే అటుగాక యిటుగాక కోమటిసాక్ష్యపు అభిప్రాయముల నిచ్చినారు ''ప్రభుత్వ ప్రకటన పోయినంతదూరము చక్కగానే యున్నదికాని— (మిగత పాఠకులే ఊహించుకొనవచ్చును) అనుమాట చాలును మితవాదుల అభిప్రాయమును వర్ణించుటకు కాంగ్రెసు నాయకులు కొందరు గొప్పవారు అందులో మహాత్ముడు గల దు తమతమ అభిప్రాయములను వెల్లడిచేయ నిరాకరించినారు లండనుపత్రికలు ఆదేశాభిప్రాయమునకు దగినట్లే యున్నవి. ఇండియా ప్రభుత్వమువారు లాంగిహారేయున ఆక్షేపణకు సమాధానమిచ్చు లక్షణమే అపత్రికల అభిప్రాయములలో కానిపించుచున్నది కాంగ్రెసువారు శాసనోల్లంఘనమును వదలినారు గావున ఇండియా ప్రభుత్వమువారు కాంగ్రెసుపై నిషేధములను తొలగించినారేగాని ఊరకనే గాదని ఒక పత్రికయు, కాంగ్రెసుపై నిషేధము తొలగింపబడినను కాంగ్రెసు యిపుడు అంతర్భేదములచే బలహీనమైయున్నది గాన అది శాసనసభల యెన్నికలలో యితరపక్షములతో పోటీయందు నెగ్గలేదని ఒకపత్రికయు—ఈవిధముగా లండను పత్రికలు వ్రాసినవి మొత్తముమీద లండనుపత్రికలు ప్రభుత్వమును సమర్థించుచున్నవి ఇంకను, మనదేశములోనే ప్రభుత్వోద్యోగులు ముఖ్యముగా సివిలుసర్వీసులోనుండు తెల్లవారు కాంగ్రెసువారు శాసనోల్లంఘనమును మరియొకసారి చేపట్టుమని చెప్పి సంపూర్ణముగా త్యజించినప్పుడు ప్రభుత్వమువారు సంపూర్ణముగా అనుగ్రహము చూపకపోవుటలో చిత్రమేమియులేదు అని సమర్థించుచున్నారు

— —

కాంగ్రెసు సంఘముల ఉజ్జీవనము

సుమారు రెండున్నర సంవత్సరములు అజ్ఞాతవాసము చేసి బొంబాయిరాష్ట్రపు కాంగ్రెసు సంఘము జూను ౧౨వ తేదీనాడు బొంబాయిలో సమావేశమయ్యెను అధ్యక్షులగు నారిమన్ గారు కార్యక్రమమును ప్రారంభించుచు పోయిన అజ్ఞాతకాలములో అనేకవిధముల త్యాగములుచేసిన సభ్యులను ప్రశంసించి యికమీదట కూడ అట్టిదివ్యమైన త్యాగముతో పని చేయుదురని ఆశించిరి ఆ సమయమున బొంబాయిలో జరుగనున్న అఖిలభారత కాంగ్రెసుసభ జయప్రదముగా జరిగించుటకు సమావేశమైన వారందరు కోరిరి తర్వాత అనేకతీర్మానములు జరిగెను అందులో ఒక తీర్మానము బొంబాయిరాష్ట్రపు కాంగ్రెసు ఆఫీసులను తెరచి ఆధ్యక్షునికిచ్చిన తీర్మానమునుబట్టి మరల బొంబాయిరాష్ట్రపు కాంగ్రెసు సంఘము పనిచేయునట్లు ఏర్పరచెను. ఇంకొకతీర్మానము బొంబాయిలో సమ్మేళనము పరిష్కరించుటకు నారిమన్ గారును సరోజినిదేవియు వారాలలో జరుగు వర్కింగు కమిటీతో చెప్పి ఏదో ఏర్పాటును త్వరలో చేయవలయునని

—

శాసనముల యెడ మహాత్ముని గౌరవము

—

ఛత్రపురలో జూను ౧౪వ తేదీ ఉదయము గరదూర్పూరు అనే మైదానములో ఒకసభ జరుపబడునట్లును, అందు గాంధిమహాత్ముడు ఉపన్యసించునట్లును ప్రకటించబడెను సభప్రారంభింపబడు సమయమునకు ఒకగంటముందుగా డిప్యూటీ మెజిస్ట్రేటు కొందరు పోలీసుఅధికారులతో వచ్చి సభచేర్చరాదని నోటీసిచ్చెను పోలీసుశాసనముయొక్క సెక్షను ౩౦ ఛత్రపురపట్టణములో అమలులోనుండెను ఇదియే సభానిషేధకారణము పధవదలుకొనబడెను మహాత్ముడు ఛత్రపురపట్టణపు పోలీసు ఇన్స్పెక్టరును పటిస్పెక్టరును పిలిపించి ఆశ్రమములో సభజరుపకూడదాయని అడిగెను కూడదని అధికారులనిరి కాని మహాత్ముడు చట్టమును స్వయముగా చదువుకొని ఆశ్రమములో సభజరుపవచ్చునని తీర్మానించెను చట్టముప్రకారము బహిరంగ ప్రదేశములో పబ్లిక్ పోలీసు సూపరింటెండెంటునుండి అనుమతిపొందవలెను అయితే అప్పుడు సూపరింటెండెంటు ఛత్రపురపట్టణములో లేకుండెను తక్కిన క్రిందిఅధికారులకు అనుమతినిచ్చు అధికారము లేకుండెను మహాత్ముడు హరిజనోద్యమమును చట్టమునకులోబడి జరుపుచుండుటచే పోలీసుఅధికారుల అనుమతిలేనిసభను జరుపనిచ్చగింపలేదు

మహాత్ముని సంచారము

మహాత్ముడు జూను ౧౫వ తేదీ ఉదయము మూడుమైళ్లు నడచి ఒకరైల్వేస్టేషను చేరి రైలెక్కెను అక్కడనుండి ఆక్కడలుకొని ప్రతిస్టేషనులోను జనులు గుంపులుగుంపులుగాచేరి మహాత్ముని దర్శనార్థమై వేచియుండిరి మార్గమధ్యమున సోనేపూరు ఖారా ఈ కొన్నింటిలో మహాత్ముడు గొప్పసభలలో ఉపన్యసించి అధికముగ విరాళములను సంపాదించెను బాలాసోరులో బండి ఒకగంటసేపు నిల్చెను అక్కడనే మహాత్ముడు

నెలుదిగి స్టేషను బైట కూడియున్న గొప్పసభలో ఉపన్యసించెను; సభలో ౩ వేలమంది ఉండిరి తరములనుండి కాలికిందకనే తొక్కవలసి వచ్చినందుకు క్షమాపణకోరి మహాత్ముడు అందరిని అస్పృశ్యతా చారమును రూపుమాప వలెననియు, సోమరితనమును, మత్తుకలిగించు పదార్థముల నిషేవణము వదలవలసినదనియు బోధించెను మహాత్మునికి ౧౨౦౦ రూపాయలు సమర్పించబడెను. తర్వాత మహాత్ముడు ఖరగ్పూరుకు బయలుదేరెను.

ఒరిస్సా రాష్ట్రములో కాలినడక సంచారమును ముగించిన మహాత్ముని అసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధి అడుగగా మహాత్ముడు యిట్లు చెప్పెను "మన రాష్ట్రము లన్నింటిలోకి ఒరిస్సా అతిదరిద్రమైనదని నేనెల్లప్పుడును తలచుచుంటిని. సంచారములో నేను పల్లెలను స్వయముగా చూచుటవలన నా యభిప్రాయమే దృఢపడినది. జనులలో గతిలేనందువలన కలిగిన నిరుద్యోగము చాలా ఎక్కువగా నున్నది పల్లెలలోని హరిజనులవాట్లు మరియే రాష్ట్రములోను లేనంత పరిశుభ్రముగానున్నవి వారి యిండ్లువారితోడి గ్రామవాసుల యిండ్లకంటె యెగూడ శుభ్రముగానుండెను తెలివిలోకూడ వారియితరులకు తీసిపోవునట్లు నాకుతోచలేదు"

దక్షిణభారత మితవాదులసభ

బ్రాహ్మణేతరులసభ ముగియగానే జూను ౧ వ తేది సాయంకాలము మదరాసులోనే చెట్టినాడుకు మారరాజాగారి అధ్యక్షతక్రింద దక్షిణభారత మితవాదుల ఫెడరేషను యొక్క కార్యనిర్వాహకవర్గము సమావేశమయ్యెను సామ్రాజ్యములో నొకభాగముగా నుంచి శాంతమైన న్యాయమైన, శాసనసమ్మతములైన సాధనములచే స్వరాజ్యము సాధించుటయే ఈ ఫెడరేషను మతమని ౧౯౩౦ జూను ౧౫ వ తేది తీర్మానింపబడి యుండెను ఆతీర్మానము యిప్పుడు మరలచేర్కొనబడెను జన్మభేదములను వదలి సంఘములో అందరికిని సమానస్థానమును సాధించుటయు ప్రభుత్వోద్యోగములలోను, శాసనసభలలోను, యితర ప్రజాసంస్థలలోను అన్నికులములవారికి తగిన ప్రాతినిధ్యము లభింపజేయుటయు ఫెడరేషను మతములో చేరవలెనని మరల చేర్కొనబడెను. ఈమతమును అంగీకరించు ప్రతివాడును ౨౧ ఏండ్లకు పైబడినవాడు ఈఫెడరేషనులో సభ్యుడుగా నుండవచ్చును దీనిని మదరాసులో అక్టోబరులో జరుగబోవు ఫెడరేషను సభకు శిఫారసుచేయుటకు తీర్మానింపబడెను ఎన్నికల విషయము ఫెడరేషను పక్షమునతగిన అభ్యర్థుల నేరుకొనుటకును ఎన్నికలలో ప్రచారము చేయుటకును, యింకను ఎన్నికల సంబంధములైన యితరపనులను నిర్వహించుటకును అధికారము ఒకబోర్డుకు యిచ్చుటకు తీర్మానింపబడెను. బోర్డులో బొబ్బిలి రాజా, చెట్టినాడు కుమారరాజాగారు, వెంకటగిరి కుమారరాజాగారు దివాన్‌బహాదరు బొల్లిని మునిస్వామి నాయుడుగారు, యూసప్‌అలిగారు యింకను ౭ గురును గలరు

మదరాసులో బ్రాహ్మణేతరుల సభ

జస్టిసు పక్షములో బ్రాహ్మణులను చేర్చుకొనుటకు తీర్మానము

కాంగ్రెసువారు శాసన సభలలో చేరుటకును ఎన్నికలలో పాల్గొనుటకును తీర్మానించగానే కాంగ్రెసుతో పోటిచేసి ఓడించుటకు దేశమందు కొన్నిపక్షములు యత్నములు చేయుచున్నవి ముఖ్యముగా లిబరలుపక్షము వారు (మితవాదులని మరియొకమాట) కాంగ్రెసుచర్యలను అధికముగ విమర్శించుట చూడ వారియొత్తు తెలియగలదు మద్రాసు రాష్ట్రములో కాంగ్రెసుకాని పక్షములలో రెండు పేరుపొందినవి ఇప్పుడు ప్రభుత్వములో అధికారము గల్గియున్న జస్టిసుపక్షము ఒకటి రెండవది దక్షిణభారత మితవాదపక్షము ఈ రెండవ పక్షమువారు మొదటిపక్షము వారితో చేతులు గలుపుటకు ఆలోచనలు జరుగుచున్నవి జస్టిసు పక్షమువారు యిప్పుడు బ్రాహ్మణద్వేషులు బ్రాహ్మణులను జస్టిసుపక్షములో చేర్చుకొనుచో లిబరల్సు పక్షమువారు ఆందులోచేరుటకు అంగీకరింతురని దక్షిణభారత మితవాదుల జస్టిసు నాయకులకు కొందరికి తెలియజేసియుండిరి దాని తర్వాత మొన్న జూను ౨ వ తేది మధ్యాహ్నము మదరాసులో బొబ్బిలి రాజాగారి ఆహ్వానముపై వివిధజిల్లాల బ్రాహ్మణేతర ప్రతినిధులు సుమారు ౧౫౦ మంది సమావేశమై బ్రాహ్మణులను జస్టిసుపక్షములో చేర్చుకొనుటకై బ్రాహ్మణేతరుల ఫెడరేషనుకు శిఫారసు చేయవలసినదని కార్యనిర్వాహక వర్గమునకు శిఫారసు చేసిరి రాబోవు భారత శాసనసభ ఎన్నికలలో జస్టిసుపక్షము పాల్గొని సభ్యులను పంపవలెననియు సభవారు ఏకగ్రీవమైన అభిప్రాయమును వెలిబుచ్చిరి ఫెడరేషను సభ అక్టోబరునెల మధ్యలో మదరాసులో జరుపవలెననట్లు కార్యనిర్వాహక వర్గమునకు శిఫారసు చేయుటకును సభవారు తీర్మానించిరి. బ్రాహ్మణులను చేర్చుకొను విషయములోనే చాలాసేపు వాదోపవాదములు జరిగెను. కొందరు బ్రాహ్మణులను చేర్చుకొనుట మంచిదికాదనిరి జస్టిసుపక్షమున అన్నివర్ణముల వారికిని అవకాశము నిచ్చుటకు తగినసమయము వచ్చినదని ఎక్కువమంది తలచిరి.

జీవరక్షామండలివారి ప్రచారము
ప. గో. జి. ఏలూరు

౨౯—౫—౩౪ —

యేడువత్సరముల క్రితమిచ్చట గొప్పజాతర జరిగియుండెను. అందు వేనకువేలు జంతువులు బలియొనర్పబడెను. యీవత్సరమీపురమున మహామారివలన నధికసంఖ్యాకులు చచ్చిపోయిరి. తద్రోగబాధను తప్పించుకొనుటకై నమ్మవార్లకు బలువురు జంతువులను బలినిచ్చెదమని నిశ్చయించుకొనిరి బలులనిచ్చినచో రోగములు నివారణ యగుననియు అమ్మవారు శాంతించుననియు పామరుల యభిప్రాయము నేడును నంతభయంకరముగా జంతువులు జంపబడునని జనులు దలచిరి

"జీవానాం రక్షణం శ్రేష్ఠ, మ్మను నార్యోక్తి ననుసరించి నేం యింద్రమల్ జీ వరద జీ శ్రీ జీవకారుణ్య సంఘ సెక్రటరీ బ్యాంకరుగారు మండలివారి నాహ్వానించిరి హైదరాబాదునుంచి ప్రచారకులు భజనమండలిని దోడ్కొనివెళ్లిరి

ప్రతిరోజు ఉ ౭ ౮౪ మొ ౭ ౧౦ వ సా, ౭ ౮౪ మొ రా, ౭ ౯ వ ప్రచారము చేసియుండిరి పెక్కువీధులలోను పెక్కుపేటలలోను, మ్యాజిక్ లాంతరు జూపించిరి స్థానిక ప్రచారకులగు ధన్ నారాయణ దాసుగారంతయో సాయ మొనర్చిరి. దక్షిణపువీధి మూడవవార్డులోగల అమ్మవార గుడివద్ద జంతువులబలి నిచ్చుచుండిరి, శ్రీ ముతులుగుడి ధర్మకర్తలు తామునర్పూజను వర్జించి, ఫలపుష్పాదుల బూజింప నిశ్చయించిరని తెలుపుటకు సంతసము గలుగుచున్నది. ౧౦ గానమ్మ జాతరకాలాన యుత్సముగా జరిగెను పూర్వమిచ్చట సుమారు నాలుగైదువేలు జీవులు జంపబడెను నేడు (౨౭—౫—౩౪) టులగాని ౧౫౦ జీవులను వధించిరి గ్రామ వేటకై నిమిటనుబోతులను నరికిరి చెప్పులుగోపి ౧౦౦ గొఱ్ఱెలను వదలిపెట్టిరి. ౫౦౦ వేడి (౫౦౦ తు) గొఱ్ఱెలనర్పించి ౦ కొండలుపూర్తిగా మానివేసిరి తమపూజలను వర్జించి అమ్మవార్లను పసుపుకుంకమలతో బూజింతురని సోదరసోదరీ మణులను ప్రార్థించుచున్నాడ,

ఇట్లు
ప్రచారకుడు వాటెబంగ్లి వెంకటసుబ్బయ్య చౌదరి

హైదరాబాదు బజారు ధరలు

(శ్రీ డాంపు లక్ష్మీనరసయ్య ఉస్మాన్‌గంజి)

14—6—1934

గోధుమలు:-తెల్లాల్య మొదలుపల్లా 13 రు		12	8
బియ్యము:—దొడ్డువి మొ		10	8
నానక్‌రాంలు కొత్తవి మొ		12	0
డిటో పాతవి		13	0
	వరకు	13	8
,, క్రిచిసాంబారులు కొత్తవి,,		12	8
డిటో పాతవి		15	6
,, రామసాగరాలు కొత్తవి మొ		11	12
	వరకు	0	0
డిటో పాతవి		12	6
కందులు పెద్దవి		10	4
చిన్నవి		9	6
కందిపప్పు పెద్ద మొ		14	0
	వరకు	14	4
చిన్నవి		13	4
	వరకు	0	0
పచ్చపెసలు		9	0
పెసలపప్పు		13	8
నల్లపెసలు		6	8
మినుములు		8	8
మినప పప్పు		14	0
ఉలవలు		5	0
జొన్నలు		9	0
	వరకు	9	4
శిరిసెనగలు		12	0
వుప్పు		12	0
తవుడు		2	8
పత్తిగింజలు మొ		6	4
అలచందలు		9	4
అనుములు		7	4
బటానాలు		8	8
బెల్లము		19	0
	వరకు	20	0
ఎఱ్ఱచక్కెర		20	0
వేరుసెనగ గింజలు చిన్నవి మొ		9	12
పసుపు		14	0
మిరపకాయలు మొదలు ,,		50	0
	వరకు	70	0
చింతపండు మొ		8	0
మెంతులు మంచివి 16 సేర్లకు		1	12
అల్లం 12 సేర్లకు మొదలు		1	8
	వరకు	1	12
వేరుసెనగనూనె సె 12 కి		2	3
	వరకు	2	4
నెయ్యి సె 40కి		46	0
	వరకు	48	0
తెల్లగడ్డలు మొ సె 12 కి		2	0
	వరకు	2	4

సంస్థానవార్తలు

ఆల్వారు సంస్థానములో క్రొత్త మునిసిపలు చట్టము

ఆల్వారు సంస్థానములో స్థానిక స్వపరిపాలనము (లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ను) వృద్ధిచేయుటకై ఘనతవహించిన ఆల్వారు మహారాజాగారి ప్రభుత్వము క్రొత్త మునిసిపాలిటీల చట్టమును ప్రకటించి దానినిగూర్చి ప్రజల యభిప్రాయములను కోరినదని స్టేట్స్మను పత్రికయొక్క ఆల్వారు విలేఖరి చెప్పుచున్నాడు. ఈచట్టము బ్రిటిషు యిండియాలో మునిసిపాలిటీల శాసనములవలె తయారుచేయబడినది. ఈక్రొత్త శాసనము ౧౯౦౩వ సంవత్సరమున ఏర్పడిన ఆల్వారు మునిసిపలు కమిటీచట్టము 1 ని రద్దుచేయుచున్నది. ఇది ప్రజల ఆమోదము పొందినవెంటనే అమలునకు తేబడును. ఈక్రొత్త శాసనము ప్రకారము ఆల్వారు సంస్థానములో అన్ని పట్టణములలోను పురపాలకసంఘము లేర్పడుచుండును.

సికారు సంస్థాన ప్రజల కష్టములు

గత సంచికలో సికారు సంస్థాన ప్రజలతరపున కొందరు రాయబారులు జూను ౨౨వ తేదినాడు క్రొత్తసీనియరు ఆఫీసరగు వెబ్ గారివద్దకుపోయి జాటు లనుభవించుచున్న కష్టములనుగూర్చి మొఱపెట్టుకొని యుండిరని చెప్పబడియుండెను. ఆజాటుల కష్టములేవియో, అవి యెంతవరకు సత్యములు, ఏవి వెంటనే తీర్పదగినవై యున్నవో మొదలగు విషయములను విచారించుటకుగాను వెబ్ గారి యధ్యక్షత్వమున నొక కమిషను ఏర్పరుచబడనున్నదని యుపుడు చెప్పబడియుండెను. ఇపుడు ఆజాటులు తమకెట్టి కష్టములు గలవని మొఱపెట్టుచున్నారో ఉదహరించబడుచున్నది.

లాలా బాలాబక్సు మాథుర్ గారు సికారు సంస్థానమునకు నిరంకుశాధికారి (డిక్టేటరు)గా నున్నాడను విషయము యిదివరకు తెలిపితిమి. ఆసంస్థానముయొక్క పోలీసుల ఉన్నతాధికారియగు మేజర్ మాలిక్ మహమ్మద్ హుసేన్ ఖానుగారు కూడ ఈలాలా బాలాబక్సుకు తోడైనారు. వీరిరువురును, వీరి యనుచరులును కలిసి బందిపోటు దొంగలవలె సికారు సంస్థానప్రజలకు భయకారణమైనారని క్రిస్టి యిండియన్ పత్రికను స్వకీయ విలేఖరి వ్రాయుచున్నాడు. ఆపత్రికయొక్క ౧౯౩౪ జూను ౨౬వ తేది సంచికలో, "వారు గ్రామ స్త్రీలయెడ చేసిన నేరములు ఫౌజ్దారి చర్యకు అర్హములై యున్నవి. వారా స్త్రీలను నేలపై పడద్రోసి యీడ్చినారు. కాళ్లతో తన్నినారు. కఱ్ఱలతోను ముచ్చెలతోను కొట్టినారు. ఆస్త్రీల భర్తలను, సోదరులను, తండ్రులను, యితరబంధువులను వారు నిర్దయగా బాధించినారు. అనేకదినములు వారికి విరయినను యీయబడలేదు." అని యున్నది. ఈ దోషారోపణను సమర్థకముగా నా స్వకీయ విలేఖరి సికారు రైతులు, స్త్రీపురుషులు, ప్రమాణపూర్వకముగా వ్రాసిన ౧౦ పత్రములను పంపియున్నాడు. ఇరువదియవ శతాబ్దిలో నెవరును గాని కలనైన గాంచని హృదయవిదారణము లగును. [illegible] గలవు ఈ సర్వతోభివృద్ధి శతాబ్దిలో ఇండియాలో ఉదారమైన జయపూరు ప్రభుత్వపాలనలోనే సికారు తికానాలో ౨౫౦౦౦౦ మందిపై యింకను మొరటు పరిపాలన యున్నదనుటది నాకాశ్చర్యకరముగ నున్నది. ఈ సికారుప్రజలు, సికారులో మొదటినుండియు ఉన్నరయితులు, పశువులతో సమానులా, పశువులకంటె హీనులా? ఏలననగా పశువులుకూడ ప్రతిదినము ఇంతక్రూరముగా బాధింపబడవు. ఈతికానాయుద్యోగులు రైతులయిండ్లను బందిపోటుచేసినారనియు రైతులను అపరిమితముగా బాధించినారనియు, సికారు అధికారుల వేషముమాత్రమే గల్గి వాస్తవమున క్రియలో బందిపోటు దొంగలగు లాలా బాలాబక్సును, ఆయనయొక్క అనుచరులును శాశ్వతమైన [illegible] విధింపదగినవారనియు అపత్రములలో చెప్పబడినది."

"ఒకవంక లాలా బాలాబక్సుగారి పరిపాలనలో క్షిప్రకారముగా జులుం సాగుచుండగా మరియొకవైపు ఆయన రైతుసంఘములను అణగద్రొక్కుటకు ఉపాయములను సాధనములను ఆలోచించుచున్నాడు. కారణమేమనగా ఈ సంఘములద్వారా రైతులు తమకష్టములను తీర్పవలసినదని జయపూరు ప్రభుత్వమునకు మొఱలు పంపుకొనుచున్నారు. ఈసంఘములు ఎంత [illegible] (అర్థము గా [illegible] [illegible]

ఖాన్ బహద్దూరు (పూర్తి పేరు ఖాన్ బహాదూరు చౌద్రి మహమ్మదుదీన్ సాహెబ్ ఈయన జయపూరు సంస్థాన ప్రభుత్వమున భూమ్యాదాయశాఖా మంత్రి)గారు జయపూర సంస్థానములో సికారుసంబంధములగు విషయములకు ఉన్నతాధికారిగా నుండునంతవరకును, దొంగబుద్ధిగల ఆయనయొక్క బంధువు మేజరున్న (సికారుపోలీసుల ఉన్నతాధికారి) లాలా బాలాబక్సు మాథురున్న సికారులో నుండునంతవరకును సికారు రైతులకు మేలెన్నటికిని కలుగనేరదు. అరైతులను ఈవిధముగా చెప్పరాని యిడుమల బెట్టుచు వారిని అవమానపఱచుటకుబదులు లాలాగారు వారి అధికారమునంతయు ఉపయోగించి ఒక్కసారిగా అరైతులందరిని తలలు నఱికించివేసిన తనకు తృప్తికలుగునో అట్లుచేసిన మేలు. మొన్న ఒకరోజు ఆయన ఫాతేపూరులో నివసించు ఒక ప్రసిద్ధుని బిలిచి జాటుహితకారిణీసభ, యనుపేర నొకసభను స్థాపించి—దొంగసభలేండి—మీరుకుకొందరు జాట్ ఉద్యోగులను నియమించి సికారులో జులుంనుగూర్చి పత్రికలలో ప్రకటింపబడు వ్యాసములకు ఖండనలను ప్రకటించవలసినదని ఆజ్ఞాపించెనట. లాలా బాలాబక్సు . . . జాటులసంఘమును అణచివేయుట తనవశముకాదను విషయమును మరచినాడుకాబోలు. ఈసంఘము జాటులు తమను సికారు భూమ్యాదాయ శాఖాధికారులనుండియు, పటియా అధికారులనుండియు రక్షించుకొనుటకై ఏర్పడినదికదా! జులుం మిమీతినది, అజాటులను మర్మ్యరమైనది. మరి వారిపుడు ఈనిరంకుశాధికారియగు లాలా బాలాబక్సుమాథురుయొక్క జులుంను అణచుటకై పోరాడుట తప్ప మరియొకగతిలేదు."

"ఇంతటి ఘోరములైనవి జరుగుచున్నను ఘనతవహించిన (జయపూరుమహారాజా)వారి ప్రభుత్వము యింకను నోరుమూసికొనియుండుట ఆశ్చర్యము అలోకళ్ల ఆశ్చర్యముగానున్నది. దీనికేదియో కారణము ఉండవలయును. గౌ॥ ఖాన్ బహదూరు సాహెబ్ గారు యిందుకు సమ్మతించుటకంటె వేఱొక కారణము కానుపించుటలేదని నేను చింతించుచున్నాను. ఇదివాస్తవముకానిచో గౌ॥ ఖాన్ బహదరుగారు నిరంకుశాధికారి స్త్రీలను బలాత్కారముగా ఎత్తుకొనిపోయెనను దోషారోపణలను సికారుఅధికారులేగాక మేజరుమాలిక్ మహమ్మదు హుసేన్ ఖాను బహాదూరున్ను దొంగలెక్కలు వ్రాసినారనియు మోసముచేసినారనియు సికారుద్రవ్యమును అపహరించినారనియు చేయబడిన దోషారోపణలను బహిరంగముగా విచారించవలయునను ఒకతీర్మానమును జయపూరు శాసనసభలో ప్రతిపాదించెదరా? వారటుల చేయగల్గినచో వారు అధికారులచే బాధపడువారియొక్క కృతజ్ఞతకు పాత్రులగుదురు అనియు, ప్రజలకు అనిరంకుశుల జులుంతగ్గుననియు నాకునమ్మకముగలదు. శ్రీ చౌద్రి నోతురాంజీగారు గౌ॥ ఖాన్ బహదరుగారిపై తమ పలుకుబడిని వినియోగించి, సికారులో జరుగుచున్న విషయములనుగూర్చి విచారణ జరుపుటకు వారిచే ఒక విచారణకమిషను నేర్పరచునట్లు చేయింతురని నేనాశించుచున్నాను. నేను జయపూరు పోలీసుశాఖపై అవిచారణపూరితమైన కమిషనుల నివేదికను సమర్పించునంతవరకు వారిహవాలాలో నేయుండెదనని మఱల చెప్పుచున్నాను. నేను చూపిన నేరములు వాస్తవములేయైనచో అనిరంకుశాధికారియు, ఆయన జట్టులో చేరిన మేజరు మాలిక మహమ్మదుహుసేన్ ఖాన్ వంటివారును ఫలితము ననుభవింతురు గాక. కానిచో నన్ను మరలవిచారణలేకయే యేండ్లకాలము ఘనతవహించిన ప్రభువుగారి శిక్షణగృహములో నుంచుటయేగాక నా సొత్తు నంతయు తీసికొనవచ్చును. గౌ॥ ఖానుబహాదూరుగారికి యింతకంటె మంచిషరతులను నేనొసంగగలనని తలచను." అని ఆస్వకీయవిలేఖరి తనలేఖను ముగించుచు యిప్పటికైనను ఖాన్ బహదరుగారు విచారణకమిషనును ఏర్పరచుటకు తొందరపడనిచో ఆయనను మేజరుమాలిక్ మహమ్మదుహుసేన్ ఖాన్ తనబంధువను పక్షపాతమైన నుండవలెను లేదా అంతకంటెలోతైన కారణమేదైనను ఉండవలెను అని సవాలు చేయుచున్నాడు.

ఆర్థిక దుస్థితిలో భూమిశిస్తు హెచ్చింపు

పాటియాలా మహారాజుగారి కొడుకు పెండ్లిండ్లకు

ఈమాసము ౧౭వ తేదీనాటి [illegible] పత్రికలో పాటియాలానివాసి యగు సర్దారు కర్తారుసింగు [illegible] గారు పాటియాలాలో మామూలు భూమిశిస్తు హెచ్చింపువల్ల వ్యవసాయకులకు కలిగిన కష్టములగూర్చి వ్రాసినలేఖయొకటి ప్రచురింపబడినది. ఆలేఖలోని ముఖ్య విషయములను క్రింద వివరించుచున్నాము.

ప్రపంచమునకంతటికిని వ్యాపించియున్న యిప్పటి ఆర్థికమాంద్యమువలన సంఘములో అందరికంటె వ్యవసాయదారులకు ఎక్కువగా దెబ్బతగిలినది. అనేకులు వ్యవసాయదారులు సర్కారువారికి పన్నులను చెల్లించలేకున్నారు. ప్రభుత్వమువారికి చెల్లించవలసిన శిస్తులను చెల్లించుటకుగాను వారు యింటి ఆడువారినగలను, తుదకు యిండ్లనుకూడ అమ్మవలసి వచ్చుచున్నది.

పాటియాలాలో పరిస్థితులు శోచనీయమగునంత భయంకరముగానున్నవి. మహారాజాగారి యింటిఖర్చు అమితమగుటచే సంస్థానకోశాగారము శూన్యమగుటయేగాక సంస్థానమునకు కోట్లకొలది అప్పు ఏర్పడినది. ఈఅప్పులలో సంస్థానము మునగకుండ తప్పించుకొనవలెనన్నచో వ్యయము అధికముగా తగ్గించబడియుండవలెను. మహారాజాగారు విపరీతమగు తమసొంతఖర్చును తగ్గించికొని యుండవలసినది. మహారాజాగారి సొంతమునకై సంస్థానాదాయములో ఎక్కువభాగము ఖర్చుచేయబడియుండెను. ప్రజల దురదృష్టవశమున మహారాజాగారికి సంతతి చాలాఎక్కువ. వారిఅందరిపెండ్లిండ్లుచేయుటకై ఎంతో ద్రవ్యము కావలసివచ్చెను. సామాన్యకాలములోనైనచో దీనిని సహింపవచ్చును. ఈకరవుకాలములో భూమిశిస్తును నూటికి ౩౫ వంతున హెచ్చించుటకంటె ఎక్కువక్రూరమైనది ఉండబోదు. ప్రజలు యిప్పటికే పన్నుల భారముక్రింద ఊపిరిఆడక యున్నారు. [illegible] ముగా ఉండే పన్నును హెచ్చించిన ఇక నేమి చెప్పవలెను? మహారాజాగారి పెండ్లిండ్లఖర్చులను సమకూర్చుటకై వ్యవసాయదారుడిపుడు తినపసికూనల నోళ్లనుండి కడపటిముద్దనుగూడ తీసివేయవలసి వచ్చినది. ఒకవేళ దుర్భిక్షకాలమును [illegible] పాటుకొని అపసికూనలు సజీవులైయుండగల్గినను వారియొక్క పంజరరూపములు సంస్థానమునకు భయముగాక బలము అగునా?

బ్రిటిషు ప్రభుత్వమువారు సార్వభౌములు. చట్టమును బట్టిచూచినను, న్యాయమును బట్టిచూచినను బ్రిటిషు ప్రభుత్వమువారు సంస్థానపరిపాలనను సంస్కరించుటవిధి. సంస్కరించుట సాధ్యముగానిచో వారుసంస్థానములను అంతమునొందింపనైన నొందింపవలయును. ఇప్పుడు ప్రభుత్వమువారు పాటియాలా మహారాజాగారినుండి ఈక్రింది ప్రశ్నలకు సమాధానము తెప్పించుకొనినయెడల వాస్తవము తేటపడగలదు —

(అ) సంస్థానాదాయములో ఎంతభాగము మహారాజాగారి సొంతఖర్చు క్రిందికిని కుటుంబఖర్చుల క్రిందికిని పోవుచున్నది?

(ఆ) సంస్థానము ఎంతవరకు అప్పులలో మునిగియున్నది?

(ఇ) ఆ అప్పుపై వడ్డీని ఎంతచెల్లించవలెను? సంస్థానకోశము దానిని చెల్లించగలిగిన స్థితిలోనున్నదా?

బ్రిటిషు ప్రభుత్వము ఇందుకు పూనుకొనునా అనునది యేప్రశ్న.

బికనీరును బొంబాయి వెలివేయదలచుట

గత శనివారము సాయంకాలము బొంబాయిలో సంస్థానప్రజామహాసభవారి యాజమాన్యమున సభ యొకటి జరిగెను ఈమధ్య బికనీరు ప్రభుత్వమువారు పరులను తమ సంస్థానములోనికి అడుగిడనీయకుండునటుల నిషేధించుచు చేసిన శాసనమును నిరసించుటకై సభ జరిగెను సభవారు బికనీరును బొంబాయి సాంఘిక విషయములలోను, వాణిజ్య విషయములలోను వెలివేయవలయునని సూచించిరి

అసభలో నారిమన్ గారి ఉపన్యాసమున్ను, పి యల్ చుద్గర్ గారి ఉపన్యాసమున్ను, అమృతలాల్ డి సేట్ గారి ఉపన్యాసమున్ను చాలా ఉద్రేకపూరితములై యుండెను

నారిమన్ గారు కౌలుచట్టము ప్రస్తుతశాసనము ఎటువంటి విషయమున ఎందుకును పనికిరాదనిరి ఇటువంటి అసాధారణ రాజకీయ దృశ్యములకు ఇండియాలో దప్ప మరెచటను తావులేదని నారిమన్ గారు చెప్పిరి నేటి ప్రపంచము లో మరెచటనైనను ఇట్లుజరిగినచో ప్రజలవాక్కులను కాలితో రాచు ఆప్రభువు వెంటనే సింహాసనభ్రష్టుడై యుండును అని నారిమన్ గారు చెప్పిరి „బికనీరుదర్బారుచే ఈమధ్య చేయబడిన ఈ పరులశాసనము, అనుచట్టమువల్ల ఈ దేశములో పుట్టియుండి పెరిగిన వారు బయటివారమనియు పరులమనియు భావింపబడుదుము కాని తెల్లవిదేశీయుడు, దేశద్రిమ్మరియైనను అనేక నేరములను చేసినవాడైనను తనయిష్టప్రకారము బికనీరులో నుండుటకు హక్కుగలిగి యుండును” అని నారిమన్ గారనిరి తెల్లవారికి అనుకూలము చేయుటకే బికనీరు దర్బారువారు ఈ ఫత్వాజాను (దఫాను అన్నమాట) చేసినారు

„భారతీయులకు కాలనీల (దక్షిణాఫ్రికా, కనడా మొదలగు బ్రిటిషు సామ్రాజ్యభాగములు) లో చూపబడుచున్న నిరాదరణముగూర్చి మనము సంవత్సరములకొలది ఆగ్రహము ను తెలుపవచ్చునుగాక అంతర్జాతీయసభలోను గుండ్రబల్లసభలలోను భారతీయుల ప్రతినిధినని చెప్పుకొను ఒకప్పుడు అల్పసంఖ్యాకుల సంరక్షణమునుగూర్చి మాట్లాడి స్వయంనిర్ణయాధికారము ఉండవలెనని వాదించిన ఆమహారాజే మన మువారికే ప్రాతినిధ్య మిచ్చినందుకు ఇప్పుడిట్లు మోసముచేసినపుడు మనలోనే ఒకరుగానుండి అతడు చూపిన ఈ పాగవృత్తమునుపట్ల ఆగ్రహము తెలుపువాడు ఒక్కడును లేడాయేగదా”

శాస్త్రసభ పి యల్ చుద్గర్ గారు ఉపన్యసించుచు ఈమధ్య కొందేండ్లకాలము జరిగిన బికనీరు కుట్రకేసు” విచారణచే బికనీరు సంస్థానములో పరిపాలన మేవిధమున నడుపబడుచున్నదో సూచించుచున్నది ఈకేసులో తీర్పుచెప్పి ౫ మాసములు గడచినవి, అప్పీలు వేయుదమన్న నింతవరకును తీర్పుప్రతులు కోరినను దొరకుటలేదు. అక్కుట్రకేసులో నేరస్థులను చేతులకు బేడీలువేసి మలమల మాడుచుండు ఎండలో చుట్టును అనేకులను పోలీసులనుపెట్టి నడిపించినారు ఇది విచారణయా లేక ధయపెట్టుటయా, అని చుద్గరుగారడిగిరి బ్రిటిషువారికి సంస్థానాధిపతులు కట్టుకడపటి రుగ్మములగుచున్నారు భారతీయుల స్వాతంత్ర్యమును సాధించుటకు ముందు నాలుగింటితో పోరాడవలసియున్నది మొదటిది సంస్థానాధిపతులు వారి నిరంకుశత్వము, రెండవది పురోహితులు, మూడవది ధనాధిపతులు, నాల్గవది విదేశీయుల ప్రభుత్వము

తర్వాత అమృతలాల్ సెట్ గారు సంగ్రహముగా నుపన్యసించిరి వారు ప్రస్తుతశాసనము నిర్దాక్షిణ్యమైనదనియు, ఆసంస్థానప్రజలను నిరుపయోగమైనదనియు చెప్పిరి సన ౧౯౧౦ సంవత్సరములో ఒక్కటియైనను మంచి పాఠశాలగ లదని మహారాజాగారు చెప్పుకొనగలరాయని వారడిగిరి తన ప్రజలకు ప్రజా ప్రభుత్వముయొక్క ఫలితములను చేర్పదనని, ఉపన్యసించుటలో మహారాజాగారు మొనగాడు ఈ ఉద్యోగ మా సత్యముగనప్పటికి మరియొక ౨౦౧ యేండ్లుదాటును అటువంటివానిని వసేకము చేసి మహారాజాగారు పరులశాసనము”వంటి కట్టుకథను బెట్టవద్దు వారించి బుద్ధిమాంద్యముతో పట్టుకొనినారు అని సెట్ గారు చెప్పిరి

బొంబాయిలో బికనీరు అప్పుకై యత్నించుట!

బికనీరు దర్బారుచేసిన పరుల శాసన మూలమున వివాదములు పుట్టినచోట, పత్రిక బికనీరుమహారాజగారు బొంబాయి సాహుకార్ల నుండి పెద్దఅప్పు మొత్తమునకై మాట్లాడుచున్నట్లు తెలియుచున్నదని వార్తను ప్రకటించినది.

పంతులు, విశేషములు

గ్రుడ్డిబాలునికి పరీక్షలో ఎక్కువమార్కులు

బెంగాలు కాంగ్రెసు నాయకుడగు జె ఎన్ గుప్తగారి కుమారులగు సాధనచంద్రగుప్త అంధుడు ఇతడు బ్రెయిలిస్క్రిప్టు ప్రకారము మెట్రిక్యులేషను పరీక్షకు తయారుచేయబడెను పరీక్షలో ఇతనికి సబ్జక్టులలో నూటికి ౭౦కంటె ఎక్కువమార్కులు వచ్చెను. మొత్తముమీద నూటికి ౭౫ మార్కులు వచ్చెను సంస్కృతములో అందరికంటె నితనికి ఎక్కువ మార్కులు వచ్చినవి.

కల నిజమగుట

హామనబరి గ్రామములో ఒక మరాఠామనుష్యునికి కలలో ఒకసన్యాసి కనబడి దగ్గరనున్న ఒక అడవిలో రెండు చెట్లక్రింద రెండుపుట్టలున్నవనియు ఆపుట్టలలో శివవిగ్రహము ఒకటి విష్ణువిగ్రహము ఒకటియు గలవనియు చెప్పెనట వాటిని అక్కడనుండి వెంటనే తీసికొని రాకున్నచో ఆపదలు గలుగునవనియు అసన్యాసి చెప్పెనట మరునాడుదయము నిద్రలేచినపిమ్మట కలగాంచినవాడు కలలో జూచిన దానిని తనగ్రామస్థులకు తెలియజేసెను అందరును అడవిలో పరిశోధించగా చెప్పినచోట చెప్పినట్లు రెండుపుట్టలు కనబడెను ఒకపుట్టలో నాలుగుచేతులుగల విష్ణువిగ్రహము కనబడెను. ఇది దొరకిన మూడవరోజు శివ విగ్రహముకూడ దొరకెను

పశులకాపరుల కర్రలు పాతాళగంగను ఉబికించుట

చెంగల్పట్టుకు ౧౦ మైళ్ల దూరములో అయ్యావ్యారు నోటలో పశులకాపరిబాలురు కర్రలతో భూమిలో పొడువగా నీరు పైకి ఉబికినది చుట్టుపట్ల చెరువులన్నియు ఎండిపోయిన సమయమున యిది భగవత్కటాక్షమని ఆప్రాంతమువారందరు సంతోషించుచున్నారు ఆ తోటలోనుండి రోజు రెండుందల గ్యాలనుల నీటిని ప్రజలు ఉపయోగించుకొనగల్గుచున్నారు

హిందూస్త్రీ మహమ్మదీయుని పెండ్లాడుట

మైమన్సింగులో సమరజిస్ట్రారు ఉద్యోగముగా ఒక మహమ్మదీయుడు గలడు ఇతనికి అద్భుతశక్తులు గలవని అనేకప్రజలు యితనికడకు వెళ్లుచుండిరి, ఆగ్రామములో పెద్దను పుచ్చుకొనుచున్న ఒక ప్రభుత్వోద్యోగి గలడు అతడు హిందువు, అతనికుమారు లిద్దరు మొదట ఆ మహమ్మదీయుని వద్ద శిష్యులుగా చేరిరి తరువాత వారి తల్లిదండ్రులు నొకరియు వచ్చిరి అయువతిని మహమ్మదీయునికిచ్చి పెండ్లిచేసిరి నువారపై మేజిస్ట్రేటు వారంటు నిచ్చెను ఆయువతి కోర్టులో ఎవరిబలవంతమునలేదే ఆ మహమ్మదీయుని వివాహమైనట్లు వాఙ్మూలమిచ్చెను తల్లిదండ్రులును ఆదే వాఙ్మూలము నిచ్చుటచే మేజిస్ట్రేటు యువతిని విడిపించెను. అసలు రిజిస్ట్రారు సవను లో ఏమతమును గాని అవలంబించినవాడుగాడు, గాని సాధువు

రక్తవర్షము

గ్వాలియరు సంస్థానములో రాఘ్గాడు గ్రామములోను చుట్టుపక్కలనుండు గ్రామములలోను మొత్తము సుమారు ౩౦ బీగాల (భూమికొలతలో ఒకమానము, బెంగాలు ప్రాంతములో వాడుకలోనుండునది) ప్రదేశములో రక్తవర్షము కురిసినట్లును, అందువల్ల ఆప్రాంతములలోని జనులు చాలా భయపడుచున్నట్లును తెలిసినది ఈవర్షము సుమారు ౩గంటలకాలము కురిసెనట

చల్దిఅన్నమువలన స్పృహతప్పుట

కుంభకోణములో ఒకయింటిలో నలుగురు పిల్లలకు ఉన్నట్లుండి కొన్నినిమిషములలోనే తలతిరుగుట మొదలుపెట్టెను కారణము విచారించగా వారు పాసిపోవుచున్నస్థితిలోనుండిన చల్దిఅన్నము తినిరని తెలిసినది. పిల్లలకు మరల ౧౦గంటలకాలము పూర్తియాగువరకు స్మృతిరాలేదు.

మొసలికి బర్రెకు పోరాటము

ఆడితెయిదునదికి ౫౦బర్రెలువచ్చి నీళ్లు త్రాగిన తర్వాత వెళ్లిపోయెను, గాని ఒకబర్రెదూడతోగూడ నిలిచియుండెను ఇంతలో నొక మొసలివచ్చి గేదెకాలునుపట్టుకొని నీళ్లలోనికి లాగుచుండెను దూడను తనతోకతో నొకదెబ్బ కొట్టగా అదూడ నీటిలోబడి మునిగిపోయెను. బర్రెకును మొసలికి జరుగుచున్న పోరాటమును చూచి ౫౦గజముల దూరమునున్న తక్కినపశువులు అరవగా వాటిలోనుండి ఒక మొసలియున్న పోతు ముందుకుతలవంచి బుస్సుమనుచువచ్చి మొసలిని తనవాడియగుకొమ్ములతో పొడువసాగెను, అరడుగుల పొడవుగల కొమ్ములదెబ్బగూడ మొసలిపట్టును విడిపించలేకపోయెను, దున్నపోతుకు ఒకకొమ్ముమాత్రము విరిగెను ఇంతలో మరికొన్ని దున్నపోతులురాగా మొసలి బర్రెనువదలి నీటిలోనికి పారిపోయెను మరికొందరితో జలతర్వాత ఈచిత్రమును గమనించి వ్రాసినవిలేఖరి అనదిలోనే ఒక మొసలిని తనతుపాకితో చంపి బైటికిదీసి చూడగా దాని శరీరమంతయు గాయములతో నిండియుండెను, ఈగాయములు అంతకుముందు దున్నపోతుకొమ్ముల పోటువలన ఏర్పడినవని విలేఖరి యూహించుచు, ఆనాడు గేదెనుపట్టుకొన్న మొసలియే చంపబడినట్లు స్పష్టమని వ్రాయుచున్నారు

పావురములు నల్లాత్రిప్పిన విధము

మెల్బోర్నులో విలియంస్ట్రీటులో ఒకయింటి డాబామీద నీటితొట్టియుండెను అక్కడ అనేకములు పావురములుగలవు వాటికి ఒకనాడు దాహమై తొట్టిమీద కొక్కెము నిరుఅందలేదు అపుడుకొన్ని పావురములు నల్లామీద కెక్కెను ఆపావురముల బరువుచే నల్లాతిరిగి తొట్టిలో నీరునిండెను పిమ్మట పక్షులన్నియు ఆనీటిని త్రాగెను ఆరోజు మొదలుకొని దప్పియైనప్పుడెల్ల ఆపావురములు యిటులనే చేయుచున్నవి

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరకు గ్రంథములు

హిందువుల పండుగలు	1-8-0
ఉచ్ఛల విషాదనాటకము	0-12-0
శిశురక్షణ	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
సంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
జడికంటిరామ శతకము	0-1-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
తిప్పన్న చరిత్ర	0-0-6
రఘునాథ	0-1-6
చారుమినారు	0-1-0
పంచముల చరిత్ర	0-3-0
హోలీకల్లారు జంత్రి	0-2-0
కాళ్లు కుబూలియ్యతులు 100 కి	2-0-0
ప్రాంసరీనోట్లు ,,	2-0-0

వలయువారు,—
గోలకొండపత్రికాలయము తూప్రబజారు
హైదరాబాదు (దక్కన్)

REG. No. N. 45 Reg. No. M. 218

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy